


కాసుల కోసం ఎంతో నీచానికి దిగజారిన కొందరు వైద్యులు

# గుండెల్ని పిండేస్తున్నారు..

**గుండెపోటు చికిత్స ప్రక్రియలో అవకతవకలు**

గుండెకు సంబంధించిన ఒక్కొక్కటి రూ.40వేలు విలువ చేసే ఇంజక్షన్ ఉచితంగా ప్రభుత్వము నుంచి పంపిణీ

ఇంజక్షన్ ప్రభుత్వానిది కాసులు అవినీతి వైద్యులకు

లక్షల్లో దోచుకుంటున్న కొందరు ప్రైవేట్, ప్రభుత్వ వైద్యులు

ప్రస్తుతం అనేకమంది గుండె నొప్పితో చనిపోతున్నారు. ఎన్నో జాగ్రత్తలు పాటించిన ఎలాంటి చెడు అలవాట్లు లేకపోయినా గుండె నొప్పి బారిన పడుతున్నారు

మిగతా 3లో

18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 15 నవంబర్ 2024 | పేజీలు 20

# అను'మతులు'లేవ్!!

**పేదలే టార్గెట్‌గా ప్లాట్లు వేసి భూమి విక్రయాలు**

**చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు**

**అహుడా అధికారుల చర్యలపైనే స్థానికుల ఆశలు**

అనంతపురం నగర కేంద్రానికి అతి సమీపంలోని బుక్కరాయ సముద్రంలో అనధికారిక వెంచర్ లు అధికమవుతున్నాయనీ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 607లో దాదాపు 2.30 ఎకరాల్లో కొందరు రాజకీయ పార్టీ నేతల ముసుగులో పేదలే టార్గెట్‌గా ప్లాట్లు వేసి విక్రయాలు జరుపుతున్నారని తెలిసింది. అది కూడా స్థానిక పంచాయతీ నుండి కానీ అహుడా నుండి గాని ఎలాంటి అనుమతి లేకుండా సెంటు భూమి రూ.లక్షల్లో పెట్టి మరీ అమ్ముతున్నారని తెలిసింది.

అనంతపురం, మేజర్ న్యూస్

ఇంత జరుగుతున్న సంబంధిత పంచాయతి అధికారులకు అన్నీ తెలిసిన అటువైపు చర్యలు దిశగా అడుగులు వేయలేదని, ఆ వెంచర్ దారులతో వారికున్న లోపాయి కారి ఒప్పం దాల కారణంగానే చూసి చూడనట్లు ఉన్నారని తెలిసింది. ఈ విషయంపై అహుడా అధికారులు దృష్టి సారించి , ప్రభుత్వానికి రావాల్సిన అన్ని రకాల పన్నులను వసూలు చేయడమే కాకుండా , నిబంధనల ప్రకారం వెంచర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు అధికారులను కోరుతున్నారు.

**ఇది బికేఎస్‌లో సర్వే నెంబర్ 607లో వెంచర్ బాగోతం**



ఫీల్డ్ ప్లాన్ ఇలా



**భూసార పరీక్షలు, క్రిమి సంహారక పరీక్ష**

## మరింత ఎక్కువగా జరగాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తి నగర్ లోని ఉన్న వ్యవసాయ శాఖ భూసార పరీక్షల కేంద్రాన్ని , క్రిమి సంహారక పరీక్ష కేంద్రాన్ని, అనంతపురం ఏడిఏ అగ్రికల్చర్ అనంతపురం కార్యాలయాన్ని పరిశీలించి మరిన్ని భూసార పరీక్షలు, క్రిమి సంహారక పరీక్ష మరింత ఎక్కువగా జరగాలని వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. గురువారం ఉదయం అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తి నగర్ లోని ఉన్నటువంటి వ్యవసాయ శాఖ భూసార పరీక్షల కేంద్రంలోని ప్రయోగశాలను, సూక్ష్మ ధాతువుల ప్రయోగశాల, విత్తన ప్రయోగశాల, వాటర్ అనాలసిస్, రంగు నేల స్వభావ విశ్లేషణ గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయోగశాల లోని ఏవోల ద్వారా మట్టి నమూనా పరీక్ష చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

మిగతా 3లో




**ఆసుపత్రిలో సాగుతున్న**

## చోరీల పరంపర

**అడ్డుకట్టపై అనేక అనుమానాలు**

**ఏకంగా హ్యాండ్ బ్యాగ్ ను ఎత్తుకెళ్లిన దుండగులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోరీల పరంపర కొనసాగుతూనే ఉంది. గురువారం ఉదయం ఆసుపత్రి లో ఉన్న చిన్నారుల చికిత్స గోపి వద్ద సింగనమల నియోజకవర్గం లోని నార్పల కు చెందిన దంపతులు తమ ఇద్దరు చిన్నారులను అనారోగ్య కారణాలతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. దీంతో చిన్నారిని వైద్యుడి వద్దకు మహిళ తీసుకు వెళ్లడంతో తన వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్ ను తన భర్త వద్ద ఉంచి

మిగతా 2లో



కర్ణాటక రాష్ట్రానికి బస్సులో తరలి వెళ్తున్న బియ్యం

మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి

**చౌక బియ్యం**

# అక్రమ రవాణాను అడ్డుకుంటాం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దారిద్ర రేఖకు దిగువున కల తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా సరఫరా చేస్తున్న బియ్యం అక్రమ మార్గాల గుండా ఇతర రాష్ట్రాలకు వెలుతున్న అంశంపై బియ్యం అక్రమ రవాణాను అడ్డుకుంటామని శ్రీ సత్యసాయి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

- పది రోజుల లోపు అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తాం
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** గురువారం ఆయన పుట్టపర్తి "మేజర్ న్యూస్"తో మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందజేస్తున్న బియ్యం ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఎగుమతి అవుతున్న అంశంపై స్పందిస్తూ దుకాణాల ద్వారా బియ్యం పొందిన లబ్ధిదారులు వ్యాపారులకు అమ్ముకుంటున్నారని, బియ్యం కొనుగోలు చేస్తున్న వ్యాపారులపై ఇప్పటివరకు 500 కేసులు నమోదు చేసి వారి నుంచి 15వేల క్వింటాళ్లకు పైగా బియ్యంను సీజ్ చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా బియ్యం అక్రమ రవాణాపై మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి

మిగతా 3లో



**పిల్లల అభివృద్ధిలో**

## తల్లిదండ్రులదే కీలక పాత్ర

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ దంపతులు వెల్లడి**

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా బాలల దినోత్సవం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులదే కీలక పాత్ర అని జిల్లా ఎస్పీ పి.జగదీష్ దంపతులు అభిప్రాయాన్ని వెల్లడించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీసు కాన్ఫరెన్స్ హాలు లో రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు పిల్లల నడుమ ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ తో పాటు ఆయన సతీమణి హేమ జగదీష్ పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఎస్పీ దంపతులు మాట్లాడారు. చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు. పిల్లల భవిష్యత్తు నిర్దేశంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం. ఫ్యామిలీ

మిగతా 2లో

## పిల్లల అభివృద్ధిలో తల్లిదండ్రులదే కీలక పాత్ర

▸▸ మొదటి పేజీ తరువాయి



అభివృద్ధి, శ్రేయస్సు, భద్రత చూడాల్సిన బాధ్యత మీపై ఉంది. రాబోవు విద్యాసంవత్సరంలో ఫస్ట్ క్లాస్ పోలీసు పిల్లలు చదువుకునేలా అనుమతుల కోసం దరఖాస్తు చేశాము. అంతేకాకుండా... స్పానిష్ టీచర్ కోసం కూడా ఆర్డీటీ వారికి లెటర్ పెట్టాము. పిల్లలకు చదువుతో పాటు ఆటలు, డ్యాన్స్, ఇతర అభివృద్ధికి కృషి చేస్తామని పిలుపునిచ్చారు. అనంతరం ప్రీ ప్రైమరీ స్కూలు పిల్లలకు బిస్కెట్స్, పెన్నులు, తదితరాలను అందజేశారు. ఈసందర్భంగా పిల్లలు పాటలు, నృత్యాలు, వేమన పద్యాలులో ప్రతిభను చాటారు. మెజీషియన్ ఇచ్చిన ప్రదర్శన పిల్లల్ని సంతోషపరిచింది.

### ఆకట్టుకున్న రోడ్డు భద్రతా నియమాల పాటింపుపై ప్రదర్శన...

రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు పిల్లలు బృందంగా ఏర్పడి రోడ్డు ప్రమాదాల నియంత్రణ... రోడ్డు భద్రతా నియమాల పాటింపుపై చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. వాహన చోదకులు, పాదాచారులు ఎలాంటి నియమాలు పాటించాలో ప్రదర్శన ద్వారా అవగాహన చేశారు

### రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు పిల్లల కోసం సిద్ధం చేసిన గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీమణి

జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్న రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు పిల్లల కోసం సిద్ధం చేసిన గదిని జిల్లా ఎస్పీ సతీమణి హేమ జగదీష్ ప్రారంభించారు. ఇప్పుడు ఉన్న తరగతి గదులతో పాటు అదనంగా పునరుద్ధరించిన ఈ గదిని చిన్నారుల కోసం వినియోగించనున్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా ( ఏ.ఆర్ ), సి.ఐ లు ధరణీ కిశోర్, క్రాంతికుమార్, దేవానంద్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, లక్ష్మీనారాయణ, సరోజ, రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు పిల్లలు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్డీఓ తనిఖీ



గుత్తి, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో ఆర్డీఓ శ్రీనివాసులు గురువారం తనిఖీలు చేశారు. అసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల సమయపాలన పాటించలేదని సమాచారం రావడంతో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఆర్డీఓ అసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యం వహించడం పై అయన మండిపడ్డారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని హెచ్చరించారు. లేని పక్షంలో బాద్యతరహితంగా వ్యవహరించిన వారపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యలయంలోని రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ యల్లప్ప, విఅర్ఓ సురేంద్ర, రఫీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి సమాజానికి పునాదులు

### - కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో గురువారం జరిగిన బాలల దినోత్సవం కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కూడేరు సర్పంచ్ మీను గా లలితమ్మ పాల్గొని, నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవం గురించి మాట్లాడారు మన దేశానికి మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు ను బాలల దినోత్సవం గా జరుపుకుంటాము అని, నెహ్రూకి పిల్లల అంటే అమితమైన ప్రేమఅని,నేటి పిల్లలే రేపటి భవిష్యత్తుకు పునాదులు అని తెలిపారు. పిల్లల చేత కేక్ కట్ చేయించి, వారుకు స్వీట్లు పంచి, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు, మూర్తి, కేశవ, అనిత, జాస్మిన్, భాను, శాంతి, శిల్ప, అరుణ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మురడి పంచాయతీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- తాగునీటి ట్యాంకు చుట్టూ మురుగు నిలిచి కలుషితమౌతున్నా పట్టించుకోరా..
- పంచాయతీ కార్యదర్శి సోమనాథ నిర్లక్ష్యం వల్లనే అంటూ గ్రామస్తుల ఆరోపణ

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి పంచాయితీలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం తయారయింది. మురడి పంచాయతీలో తమ్మేపల్లి, మురిడిలోనే పలు కాలనీల్లో మురుగు నిలిచి దోమల బెడద ఎక్కువైంది. దీంతో గ్రామంలోనే ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి సోమనాథ్ నిర్లక్ష్యం వలెనే అంటున్న గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉన్న తాగునీటి చుట్టు మురుగు నిలిచి అస్తవ్యస్తంగా తయారయింది. దీంతో తాగు నీటిలోకి మురుగు చేరడంతో తీవ్ర రోగాల బారిన పడుతున్నారు గ్రామస్తులు. పలుమార్లు కాలనీవాసులు పంచాయతీ కార్యదర్శికి సమస్యను విన్నవించిన పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు వెళ్లవెత్తుతున్నాయి. ఈ



నిర్లక్ష్యపు పంచాయతీ కార్యదర్శి ధోరణికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. కనీసం మురుగుపై బ్లీచింగ్ కూడా చల్లడం లేదని ఆరోపిస్తున్నారు. మురడి పంచాయతీలో అంతా ఇంతా కాదు ఎటు చూసినా పలు కాలనీలో అస్తవ్యస్తంగా పారిశుద్ధ పనులు అధ్వానంగా తయారయ్యాయి. అంతేకాకుండా మురుగు ఎక్కువగా నిల్చడంతో దోమల బెడద తయారై దోమల విజృంభణ రేకెత్తిస్తుంది. ఇలా మురిడి పంచాయతీలో మురుగునూరు అడుగడుగున నిలిచి అస్తవ్యస్తంగా తయారన్నడంలో సందేహం ఏమీ లేదు. పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లి వెతుతున్నాయి. ఇలాంటి పంచాయతీ కార్యదర్శి గ్రామానికి అవసరమాంటు మరికొందరు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి ప్రధాని నెహ్రు జయంతి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి ప్రధాని స్వాతంత్ర్య సమరయోధులు జవహర్ లాల్ నెహ్రు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో దౌల్తాపురం ప్రభాకర్ మాట్లాడుతూ నెహ్రు గారు శాస్త్రీయ పురోగతి సమానత్వం విద్య దేశంలో పెద్ద పెద్ద డ్యామ్ లను నిర్మించి వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చిన అధునిక పితామహుడు అనేక పరిశ్రమలు స్థాపించి భారత దేశాన్ని అధునిక దేశంగా తీర్చిదిద్దిన స్వాప్నికుడు పంచవర్ష ప్రణాళికలు రూపొందించిన స్థాపకుడు దేశం గర్వించదగ్గనాయకుడు నెహ్రు అని కొనియాడారు. ఈ జయంతి వేడుకలలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి లక్ష్మి నారాయణ యాదవ్, తగరం రామాంజినేయులు, గుంతకల్లు మాజి పట్టణ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, రైతు సంఘం నాయకుడు కమాన్ తిమ్మారెడ్డి, ఎన్ ఎస్ యూ అధ్యక్షుడు అక్రమ్ బాషా, గుంతకల్లు పట్టణ మహిళా అధ్యక్షురాలు దీప్తి, ప్రధాన కార్యదర్శి లతా, ఉపాధ్యక్షురాలు తులసమ్మ, కార్యదర్శి కమలమ్మ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞానాన్ని పెంచే భాండాగారాలు

### - గ్రంధాలయ అధికారి వన్నూరు స్వామి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం ఆదీనములో పనిచేయుచున్న శాఖ గ్రంథాలయం కనేకల్ నందు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని మొదటిగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తకసంపదను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, ఎక్కడ అందుబాటులో లేని పురాతన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయన్ని తెలిపారు. అలాగే గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవడం మనందరి భాధ్యత అని, గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్ఆర్ రంగనాథన్, కల్లూరు సుబ్బారావు, అయ్యాంకి వెంకటరమణయ్య మొదలగువారి కృషి వల్లనే ఈ రోజు ఇన్ని గ్రంథాలయాలు ఏర్పడ్డయని తెలిపారు. అలాగే తాను సాహిత్యం మీద మక్కువ గ్రంథాలయం ద్వారానే పెరిగింది అని, ప్రతి పుస్తకానికి ఒక పాఠకుడు ఉండాలని అని, టెక్నాలజీ ఎంతపెరిగిన పుస్తకం విలువ ఇంకా తగ్గలేదు అని తెలియజేసారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి వన్నూరుస్వామి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రాకాల పుస్తకాలు చదవాలని, ఏ ఒక్కా పుస్తకం తక్కువ కాదని చిన్న పుస్తకం చదవడం ద్వారా కూడా ఎంతో జ్ఞానం సంపాదించవచ్చని తెలియజేసారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తాం అని, ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిగా పాల్గొని విజయవంతం చేయాలనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి టీ. వన్నూరు స్వామి విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు - ఏడిఏ పద్మజ



కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతులకు ఫర్టిలైజర్ దుకాణదారులు ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేట్లకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడు పద్మజ హెచ్చరించారు. వారం కనేకల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫర్టిలైజర్స్ జువారి పట్ల షాపులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. సందర్భంగా ఏడీఏ పద్మజ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ సంచారకులు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల గోడౌన్లో నిలువలను రికార్డులను ఫారం సున్నా అనుమతి పత్రాలను పరిశీలించామన్నారు. ఫారం సున్నా లేని రెండు కంపెనీలకు చెందిన ఐదు రకాల ఎరువులను గుర్తించి క్రయవిక్రయాలు జరపకుండా నిలువుదల చేశామన్నారు. నిలుపుదల చేసిన ఎరువులలో 99 కేజీల పొడి ఎరువులు నల 240 లీటర్ల ద్రవం ఎరువులు కలిపి రూ.4,09,835లు విలువ ఉంటుందన్నారు. దుకాణాలలో రైతులకు తప్పకుండా జీఎస్టి బిల్లులు మాత్రమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ వ్యవసాయ సంచారకులు ఏవో శ్రావణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో సాగుతున్న చోరీల పరంపర

▸▸ మొదటి పేజీ తరువాయి

వెళ్ళింది. మరో చిన్నారి నీ గమనిస్తుండగా ఆదమరిచి అక్కడ ఉన్న హ్యాండ్ బ్యాగ్ ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వాటిలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, చిన్నారులకు సంబంధించిన ఆరోగ్య చికిత్సల రిపోర్టులు ఉన్నాయని దీంతోపాటు నగదు కూడా ఉందని వారు వాపోయారు. ఇలాంటి సంఘటనలు రోజువారిగా జరుగుతున్న అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి చలనం రావడం లేదు.

### ఫ్యానును ఎత్తుకెళ్లిన దుండగులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని ఎఫ్ఎం (ఫిమేల్ మెడిసిన్) వార్డ్ లో బుధవారం సాయంత్రం బిగించేందుకు తీసుకువచ్చిన కొత్త ఫ్యాన్ ను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఫ్యాన్ బిగించేందుకు విద్యుత్ ఉద్యోగి వెళ్ళగా సీలింగ్ పై సరైన సామాగ్రి లేకపోవడంతో ఫ్యానును అక్కడే ఉంచి వెళ్లిపోయాడు. గురువారం ఉదయం వార్డులోకి వెళ్లి చూడగా అందులోని నూతన ఫ్యానును ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. అయితే నిత్యం రద్దీగా ఉండే ఆసుపత్రి పరిధిలో ఇలా రోజువారి తంతుగా దొంగతనాలు జరుగుతున్న కనీస చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి అధికారులు కూడా పెద్దగా వాటిపై చర్యలు తీసుకోవడం లేదు. సెక్యూరిటీ సిబ్బంది ఉన్నప్పటికీ చోరీల పరంపరా కొనసాగుతూనే ఉంది.

## రేపు మండల సర్వసభ్య సమావేశం



కూడేరు, మేజర్ న్యూస్ : స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించబడునని ఎంపీడీవో కుల్లాయి స్వామి పేర్కొన్నారు. ఈ సమావేశమునకు, జడ్పిటిసి ఎంపీటీసీ లు,సర్పంచులు, మండల ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు సమావేశము నాకు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు. అదేవిధంగా మండలంలోని వివిధ శాఖ అధికారులు తమ నివేదికలతో ఈ సమావేశమునకు హాజరు కావాల్సిందిగా ఎంపీడీవో కుల్లాయి స్వామి సూచించారు.

### భూసార పరీక్షలు, క్రిమి సంహారక పరీక్ష
## మరింత ఎక్కువగా జరగాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒక రోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారని ఆరా తీశారు. అలాగే కొత్త భవన నిర్మాణానికి నివేదికలు తయారు చేయాలని, ఫైర్ ఎన్ఓసి తీసుకోవాలని, సంచార భూసార పరీక్ష వాహనాన్ని నిరుపయోగంగా ఉంచకుండా రైతులకు ఉపయోగపడే విధంగా వాహనాన్ని ఉపయోగించాలని అన్నారు. అలాగే ఈ వాహనంలో రైతులకు అవగాహన కల్పించే విధంగా ఉపయోగించాలని సూచించారు. అలాగే క్రిమిసంహారక మందుల పరీక్ష కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న వస్తువులను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తొలగించే ఏర్పాట్లు చేయాలని, ఆవరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని, ఫైర్ రెస్టింగ్ మిషన్ కండిషన్ లో ఉండేలా చూడాలని అన్నారు. భవన మరమ్మత్తుల కొరక తయారు చేసి నివేదికలను సమర్పించాలన్నారు. అలాగే అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ డివిజన్ కార్యాలయానికి ఐఎస్ఓ సర్టిఫికెట్ పొందే విధంగా తయారు చేయాలని, భవన మనమత్తులకు సంబంధించిన నివేదికలను తయారుచేసి పంపాలన్నారు. కార్యాలయానికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్ లను రియాక్టివేట్ చేశాను చేసే విధంగా చూడాలన్నారు.



అలాగే కార్యాలయాన్ని మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంటుందో అదేవిధంగా కార్యాలయాన్ని ఉంచాలని సూచించారు. నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్ ను, ఇతర వస్తువులను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తొలగించే విధంగా చూడాలన్నారు. పరీక్షలకు సంబంధించిన నమూనాలను భద్రపరిచేందుకు రెండు గదులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం సంబంధించిన ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ కానీ ఫైర్ ఎన్ఓసి కానీ ఉండాలని, ఇక్కడ నిర్వహిస్తున్న ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ ను ముందుకు తీసుకు వెళ్లాల్సిందిగా ఆదేశించారు. ఇక్కడ జీతభత్యాలు తీసుకుంటూ డిప్యూటేషన్ పై పని చేస్తున్న ఉద్యోగులను వారి డిప్యూటేషన్ రద్దుచేసి ఇక్కడే కొనసాగే విధంగా చూడాలని అన్నారు.అనంతరం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడిఏ ఉమామహేశ్వరమ్మ, ఏడిఏ లు పుష్పలత, హేమావతి, రవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెల్ని పిండేస్తున్నారు..

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం అనేకమంది గుండె నొప్పితో చనిపోతున్నారు. ఎన్నో జాగ్రత్తలు పాటించిన ఎలాంటి చెడు అలవాట్లు లేకపోయినా గుండె నొప్పి బారిన పడుతున్నారు. అలాంటి గుండె నొప్పి నుంచి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గుండెపోటు చికిత్స కార్యక్రమాన్ని ఈ సంవత్సరం మొదటలో ప్రారంభించింది. అప్పట ినుంచి ఇప్పటివరకు ఈ కార్యక్రమం విజయవంతంగా నడుస్తుంది. దీనివల్ల ఎంతో మంది ప్రజలు గుండెనొప్పి నుంచి బయటపడు తున్నారు. కానీ కాసులు దోచుకోవడానికి అలవాటు పడ్డ కొందరు వైద్యులు ఆఖరికి గుండెనొప్పి బాధితులను కూడా వదలటం లేదు. వారి నుంచి కూడా లక్షల్లో దోచుకుంటూ అవినీతికి తెర లేపుతున్నారు. అసలేం జరుగుతుందంటే..

**ఒక్కో ఇంజక్షన్ విలువ రూ.40వేలు :**

గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రి. ఈ ఆస్పత్రికి గుండె నొప్పి కోసం రోజుకి ఎంతోమంది వస్తుంటారు. గుండె నొప్పి నుంచి కాపాడాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో గుండెపోటు చికిత్స కార్యక్రమాన్ని (%ంవఎఱ%) ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ఒక్కో ఇంజక్షన్ విలువ 40 వేల రూపాయలు వీటిని ప్రభుత్వ ఆసుపత్రులకు ఉచితముగా అందజేస్తుంది. ఎవరైనా గుండె నొప్పి అని ఆసుపత్రికి వస్తే వైద్యులు పరీక్షలు చేసి ఈసీజీ తీసి ఏ విధంగా ఉంది అనేది అబ్ అనే యాప్ లో అప్లోడ్ చేస్తారు. దీనికోసం ప్రత్యేకంగా ఫోన్ కూడా అందుబాటులో ఉంచారు. అక్కడ గుండెకు సంబంధించిన వైద్యులు దీనిని



చూసి తాంబూలైజ్ చేసి (టెనిక్టివ్ ప్లస్ ) అనే ఇంజక్షన్ ఇవ్వండి అని చెబుతారు. అప్పుడు ఇక్కడి వైద్యులు ఆ ఇంజక్షన్ ను ఇస్తారు. తదుపరి మెరుగైన వైద్యం కోసం అనంతపురం కు పంపిస్తారు.

**కాసుల కోసం కాటేస్తున్నారు :**

గుంతకల్లులోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులుగా పనిచేస్తూ ప్రైవేట్ క్లినిక్ లు కొందరు పెట్టుకున్నారు. వారి వద్దకు గుండె నొప్పి కోసం అనేకమంది వెళ్తున్నారు. కాసులకు అలవాటుపడ్డ అక్కడి వైద్యులు ఈ గుండె నొప్పి వెంటనే తగ్గాలంటే ఒక ఇంజక్షన్ వేయాలని దాని విలువ 40 వేలు అని చెబుతారు. ప్రాణాలు నిలుపుకోవడం కోసం ఏమీ ఆలోచించకుండా సరే అని వైద్యులతో గుండెనొప్పిబాధిత బంధువులు అంటారు. అప్పుడు ఆ వైద్యులు ఎవరికి తెలియకుండా ప్రభుత్వం నుంచి వచ్చినటువంటి ఇంజక్షన్ తీసుకొని వారికి వేస్తారు. పేరుకేమో ప్రైవేట్ ఆస్పత్రిలోనే ఉండేటువంటి ఇంజక్షన్ వేసినట్లు వారి నుంచి పైసలు తీసుకుంటారు. కానీ ఆ ఇంజక్షన్ ప్రభుత్వం నుంచి వచ్చిన ఇంజక్షన్ అని వారికి తెలియదు.

**ఈ అవినీతి ఎప్పటినుంచి జరుగుతుంది, ఈ అవినీతికి పాల్పడుతున్న వైద్యులు ఎవరు, ఆ ప్రైవేట్ ఆసుపత్రుల పేరు ఏమిటి, ఇప్పటివరకు ఎన్ని ఇంజక్షన్లు ఆ విధంగా వేశారు, ప్రజల నుంచి ఎంత దోచుకున్నారు అనే పూర్తి వివరాలతో రాబోయే కథనాలలో మీ ముందుకు.**

### రచ్చమరిలో ఇసుక రీచ్
### త్వరలో ప్రారంభిస్తాం : ఆర్డిఓ వసంత బాబు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని రచ్చమరి గ్రామంలో త్వరలోనే ఇసుక రీచ్ ను ప్రారంభిస్తామని ఆర్డిఓ వసంత బాబు తెలిపారు. గురువారం ఆర్డీవో వసంత బాబు పచ్చిమిర గ్రామంలోని ఇసుక రీతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వసంత బాబు మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు రచ్చమరి గ్రామంలోని ఇసుక ను పరిశీలించడానికి వచ్చామన్నారు. త్వరలోనే ప్రైవేటు ఏజెన్సీ వాళ్లను టెండర్లకు పిలిచి ఇసుక రీచ్ ను ప్రారంభిస్తామని తెలిపారు. ఆర్డీవో వసంత బాబుతో పాటు తహశీల్దార్ ఫణి కుమార్, పంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి, రచ్చు మర్రి సర్పంచ్ రుద్రముని, వీఆర్వో రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం గురువారము ఘనంగా జరుపుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు బాలల దినోత్సవం అంటే పండగల జరుపుకుంటారని, భారత ప్రథమ ప్రధానమంత్రి అయిన శ్రీ పండిట్ జవహర లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం ఘనంగా జరుపుకుంటామని. ఆయనకు పిల్లల పట్ల ఉన్న మమకారాన్ని, ఇష్టాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. ఆయన పిల్లల మీద చూపించే ప్రేమకు గుర్తుగా ఆయన చొక్కాపై ఎల్లప్పుడూ ఎర్రటి గులాబీని ధరించే వారిని. ఆ పువ్వుల లాగే పిల్లలు కూడా ఎంతో ఆహ్లాదకరంగా స్వచ్ఛంగా ఉంటారని ఆయన విశ్వాసంని పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు మరియు ప్రధానోపాధ్యాయురాలు సుమా శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగానే విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందర్నీ అలరించాయి. విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### సాయి విజ్ఞాన్ పాఠశాలలో
## బాలల దినోత్సవ సంబరాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం మూడవ రోడ్ సాయి విజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు ఎం .పి. శ్రీనివాసులు, సి. కరుణాకర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి .లావణ్య రామ్ పాల్గొ న్నారు. కార్యక్రమంలో భాగంగా బాలల దినోత్సవం యొక్క ప్రత్యేకత, పిల లకు ఎంతో ఇష్టమైన చాచా నెహ్రూ గొప్పతనం గురించి వివరించి ఆయన జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా చేసుకుంటామో వివరించి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా చిన్నారులు నెహ్రూ వేషధారణతో వేదికకి మరింత అందాన్ని చేకూర్చారు పిల్లలందరూ వివిధ రంగుల రంగుల వస్త్రధారనలో ఆటపాటలతో మరింత అందాన్ని చేకూర్చా రు. చిన్నారులు యొక్క తీయని మాటలతో నెహ్రూ గురించి ఎంతో చక్కగా వివరించారు. అంతేకాకుండా బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేయడం జరిగిం ది. చివరలో జనగణమన పాడి, స్వీట్స్ పంచి కార్యక్రమాన్ని ముగించారు.

### చౌక బియ్యం
## అక్రమ రవాణాను అడ్డుకుంటాం

▸▸ మొదటి పేజీ తరువాయి

వరకు అధికారులు దాడులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో వినియోగదారుల రక్షణ కమిటీతోపాటు ధరల నియంత్రణ కమిటీ, విజిలెన్స్ కమిటీలు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సెప్టెంబర్ 30వ తేదీ కొత్త జీవో వచ్చిందని, కమిటీల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించడం జరిగిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు మరో వారం రోజుల లోపు కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కమిటీలు ఏర్పాటు అయిన తర్వాత సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని పెట్రోల్ బంకులలో మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స కేంద్రం, గాలి మిషన్ తదితర వాటిని ఆన్లైన్ ద్వారా జియో ట్యాగింగ్ చేసి ఫోటోలు ఎప్పటికప్పుడు తీసి పంపించడం జరుగుతుందని, పెట్రోల్ బంకులలో ప్రభుత్వ సూచనల మేరకు మౌలిక సదుపాయాలు లేకుంటే వాటిని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారుల రక్షణ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ, విజిలెన్స్ కమిటీలలో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులను నియమించడంపై ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదన్నారు. జిల్లాలోని హోటల్స్ తో పాటు, ప్రైవేటు వసతి గృహాలు, కళాశాలలు తదితర వాటిలో ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ గ్యాస్ వాడకంపై గత నెలలో జిల్లా వ్యాప్తంగా 95 సిలిండర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్కరికి పది నుంచి 25 వేల వరకు జరిమానా విధించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3,000 సిలిండర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మండల స్థాయి అధికారులే అక్రమ గ్యాస్ వినియోగంపై ఇప్పటివరకు కేసులు నమోదు చేశారన్నారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీలో భాగంగా సుదూరంగా ఉన్న ప్రాంతాలకు సరఫరా చేసేటప్పుడు 30 రూపాయలు మాత్రమే అదనపు చార్జ్ తీసుకోవాలని, అదనంగా డబ్బులు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకొని నివేదికను జాయింట్ కలెక్టర్ కు పంపడం జరుగుతుందన్నారు. చౌక ధాన్యపు డిపోలలో డీలర్లు డబ్బాలు పెట్టి తూకం వేయరాదని, అలా తూకం వేసే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసే 349 ఎఫ్డిఓ వాహనాలకు గాను 93 ఖాళీలు ఉన్నాయని, అటువంటి చోట చౌక ధాన్యపు డిపోల ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

### దేశ భవిష్యత్తు పిల్లలపై ఆధారపడి ఉంది
#### : కూడేరు సిఐ శివరాముడు



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలోని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూడేరు సిఐ శివరాముడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలల దినోత్సవం గురించి ప్రసంగించారు. దేశ భవిష్యత్తు పిల్లలపై ఆధారపడి ఉంది అని సమాజానికి పిల్లలే పునాదులు అని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యను, ఈజీ లెర్నింగ్ మెథడ్ ద్వారా పిల్లలకు బోధించాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. జవహర్లాల్ నెహ్రూ గురించి చెబుతూ, మన దేశ స్వాతంత్రం కోసం నెహ్రూ గాంధీ మహాత్మునితో కలిసి ఎన్నో పోరాటాలు చేశారు అని, ఎన్నోసార్లు జైలుకు వెళ్లారని, జైల్లో ఉన్నప్పుడు ది డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే గ్రంధాన్ని రచించాడు అని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ సీఐ శివ రాముడుని శాలువా కప్పి, పూలహారాలతో సన్మానం చేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ మంత్రముగ్ధుల్ని చేశాయి. అనంతరం విద్యార్థులకు సిఐ శివరాముడు చేతులమీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్లు శ్రీధర్, హేమ, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

### విద్యార్థులు పుస్తక పఠనం అలవరచుకోవాలి
#### - ఎంఈఓ జయానాయక్

**పామిడి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు పుస్తక పఠనం అలవరచుకోవాలని ఎంఈఓ జయానాయక్ పేర్కొన్నారు. పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయాధికారిణి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యావంతులు సమాజంలో గౌరవింపబడతారన్నారు. విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యత, విజ్ఞానం యెఎక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు, సభికులందరి చేత ప్రతిజ్ఞను చేయించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# జననేత



**అట్టహాసంగా అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు స్వాగతం...**

**అనంత జిల్లా పొలిమేరల నుండి జన సైనికుల సంబరాలు**

**పూల వర్షం కురిపిస్తూ స్వాగత సుమాంజలులు...**

**జోరు వర్షంలోనూ చెరగని అభిమానం...**

**భారీ గజమాలతో అఖండ స్వాగతం...**

**బాణాసంచా డప్పు వాయిద్యాలతో వేడుకలు చేసుకున్న జనసైనికులు...**

**ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధిలో మా అధినేత పవన్ కళ్యాణ్ మార్క్ చూపుతాం.. అహుడ చైర్మన్ టీసి వరుణ్**

**తల్లిదండ్రులకు వరుణ్ పాదాభివందనం..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

దశాబ్ద కాలానికి పైగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేస్తూ జనసైనికులను ఏకతాటిపై నడిపిన తమ అభిమాన నేత, జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ అహుడ చైర్మన్ హోదాలో మొదటిసారి అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా సంబరాలు మిన్నంటాయి. అహుడ చైర్మన్ టీసీ వరుణ్ కు అట్టహాసంగా స్వాగతం పలికేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు, కూటమి నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంత జిల్లా పొలిమేరల లో ఉన్న బాటలో సుంకులమ్మ దేవాలయంలో టీసీ వరుణ్ దంపతులు ప్రత్యేక పూజల అనంతరం భారీ కాన్వాయ్ తో ర్యాలీగా బయలు దేరారు. జాతీయ రహదారి పొడవున జన సైనికులు పూల వర్షం కురిపిస్తూ.. స్వాగత సుమాంజులులు పలికారు.





## భారీ గజమాలలతో అఖండ స్వాగతం

అనంతపురం గుత్తి రోడ్డు ఐదులైట్ల సర్కిల్లో జనసేన నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, గ్రంధి దివాకర్, జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు జిల్లా సహాయ కార్యదర్శులు అవ్వకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ ఆధ్వర్యంలో గజమాలతో అఖండ స్వాగతం పలికారు. నగరంలోని అంబేద్కర్ ఫ్లైఓవర్ దిగిన తర్వాత భారీ ర్యాలీగా వస్తున్న టీసీ వరుణ్ కు నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో జనసైనికులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలవేసి విశేష స్వాగతం పలికారు.

## యువనేత వరుణ్‌కు విద్యార్థుల ఘన స్వాగతం..

యువతలో మంచి ఫాలోయింగ్ ఉన్న యువ నేత టిసి వరుణ్ అహుడ చైర్మన్ హోదాలో అనంతకు వచ్చిన సందర్భంగా విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్థానిక గుత్తి రోడ్డు నారాయణ కళాశాల వద్ద జనసేన భగత్ సింగ్ విద్యార్థి విభాగం సిద్దు, వెంకట సాయి, విద్యార్థి నాయకులు పాపిరెడ్డిపల్లి పృథ్వీ, వినోద్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. జై పవన్ కళ్యాణ్... టీసీ వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. గుత్తి రోడ్డు ప్రాంగణమంతా హోరెత్తించారు.

## వరుణుడిని వెంటపెట్టు కొచ్చిన వరుణ్.. జోరు వర్షంలో నూ చెరగని అభిమానం..

అనంతపురం నగరంలోని శ్రీకంఠం సర్కిల్ లోకి అహుడ చైర్మన్ టిసివరుణ్ భారీర్యాలీగా చేరుకోగానే వర్షం ప్రారంభమైంది. వరుణుడిని వరుణ్ వెంటపెట్టుకొచ్చారని జన సైనికులు అభిమా నులు జోరు వర్షంలోనూ చెరగని అభిమానంతో డప్పు వాయి ద్యాలకు చిందులు వేశారు. అంత భారీ వర్షంలోనూ కార్యకర్తలు చెక్కుచెదరకుండా టిసి వరుణ్ స్వగృహం వరకు ర్యాలీలో కొనసాగడం విశేషం.

## ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధిలో మా అధినేత పవన్ కళ్యాణ్ మార్క్ చూపుతాం.. అహుడ చైర్మన్ టి సి వరుణ్..

ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక భూమిక పోషించే అహుడా సంస్థ అభివృద్ధిలో తమ అధినేత, మా దేవుడు కొణిదల పవన్ కళ్యాణ్ మార్క్ చూపిస్తామని చైర్మన్ టీసి వరుణ్ మీడియా ముఖంగా తెలిపారు. జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానన్నారు. అనంతపురం నగర అభివృద్ధి విషయంలో అందర్నీ సమన్వయం చేసుకొని ముందుకెళ్తామని, కూటమినేతల పరస్పర సహాయ సహకారాలతో విశేష అభివృద్ధికి బాటలు వేస్తామని టీసీ వరుణ్ పునరుద్ఘాటించారు.



## అమ్మానాన్న ఆశీస్సులు..

అహుడా చైర్మన్ గా నియమితులైన అనంతరం అనంతపురం లోని తన స్వగృహానికి భారీ ర్యాలీగా చేరుకున్న టీసీ వరుణ్ కు వీర మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వరుణ్ తల్లిదండ్రులు టీసి నీరజ, టిసి కిషోర్ లకు పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ కు



తల్లిదండ్రులు, వరుణ్ సతీమణి యామిని లు మిఠాయి తినిపించి హర్షం వ్యక్తం చేశారు.

---

## జేఎన్టీయూలో ఘనంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు..



**పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పరిపాలన భవనంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం జేఎన్టీయూ కళాశాల ఆవరణలో ఉన్న జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య యూనివర్సిటీ ఉన్నతాధికారులు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ.. సాంకేతిక రంగం అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. పరిశోధనాత్మకంగా ఆలోచించినప్పుడే నూతన ఆవిష్కరణలకు ఆస్కారం ఉంటుందని.. నెహ్రు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితులు కావాలని ఉపకులపతి కోరారు. అలాగే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఓటిపిఆర్ఐ లో పండిట్ నెహ్రూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య భానుమూర్తి, ఆచార్య సత్యనారాయణ, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య సురేష్ బాబు, ఆచార్య ఈశ్వర్ రెడ్డి, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య బి. దుర్గా ప్రసాద్, ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య ప్రశాంతి, ఆచార్య వైశాలి ఘోర్పడే, డాక్టర్ టి. నారాయణ రెడ్డి, ఆచార్య శివ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, ఆచార్య టి. బాల నరసయ్య, హెచ్ఓడి లు ఆచార్య భువన విజయ, డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి, డాక్టర్ కె.యఫ్. భారతి, డాక్టర్ కళ్యాణి రాధా, డాక్టర్ కళ్యాణ్ కుమార్, అజిత, డాక్టర్ అరుణ, ఏ ఆర్ లు బోధన బోధనేతర, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# సామాజిక సేవా శిఖరం ఎర్రగుంట జయన్న





## ఆపదలో ఉన్నారంటే.. ఆదుకుంటాడంతే !

**ఇతడి సేవా కార్యక్రమాలను గుర్తించి సేవ రత్న పురస్కారం అందజేత**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కోట్లు కూడ పెట్టినా ఇతరులకు దానం చేయాలంటే కొందరికి మనసుండదు, ఆపదలో సహాయం చేయాలంటే దానికి పెద్ద మనసు ఉంటేనే సాధ్యమవుతుంది. తను పుట్టింది పేద కుటుంబం అయినా సేవ చేయడంలో ముందు ఉండడమే అతని నైజం. ఆపదలో ఉన్నారని తెలిసిందంటే అరక్షణమైన ఆగడంతే. అలాంటి మనసున్న మారాజు ఎవరో తెలుసుకుందాం.

**బాధలు తెలుసుకొనే... సేవకు కదిలే :**

కుందుర్పి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన టి.జయన్న నిరుపేద కుటుంబంలోనే హనుమంతప్ప, ఓబక్క దంపతుల నాలుగో సంతానం ఎర్రగుంట గ్రామంలో జన్మించారు. సమాజానికి సేవ చేయాలని ఆలోచన చేస్తున్న తరుణంలో ఒక న్యూస్ పేపర్ లో వచ్చిన యాడ్ చేసి అప్లై చేయడం తో వైఎస్ఈఎస్ కంప్యూటర్ శిక్షణ ఏర్పాటుకు గుంతకల్లులో అవకాశం కల్పించారు. అప్పటినుంచి గుంతకల్లు పట్టణము మరియు చుట్టుపక్కల గ్రామాలలోని ఎంతోమంది విద్యార్థులకు దాదాపు 17సంవత్సరాలుగా కంప్యూటర్ శిక్షణను కొనసాగిస్తూ వారిని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తున్నాడు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు స్వయం ఉపాధి కోర్సులు శిక్షణ ఇవ్వడం వాళ్లను ఆర్థికంగా నిలదక్కోవడానికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి జయన్న. ఇతనుచేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో సర్వేజనా సుఖినోభవంతు సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ వారు సేవ రత్న పురస్కారంతో సన్మానించి అవార్డు అందజేశారు. ఇతనికి తోడుగా తన భార్య దుర్గ కూడా వెన్న అంటూ ఉంటూ ఇతను చేసే ప్రతి సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ వెనక ఉంటూ నడిపిస్తున్నది. సేవ చేయడం గొప్ప వరంగా భావిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఇతడిని ప్రోత్సహిస్తున్న మిత్రులు శంకర పురుషోత్తం గణేష్ బద్రి కిషోర్ సురేష్ రాజు శివలింగప్ప శివ మారెప్ప రామలింగ రమేష్ నరసింహులు.

సూర్య వార్తకు స్పందన

## వరి పంటలను పరిశీలించిన ఏవో

అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలో బుధ వారం కురిసిన వర్షాలకు వరి, మొక్క జొన్న, వేరుశనగ, కూరగాయల పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయని, దాంతో వర్షానికి వరి రైతులు విలవిల అంటూ గురువారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించడంతో గురువారమే మండల



వ్యవసాయ అధికారి వెంకటరమ ణాచారి, సిబ్బంది హుటాహుటిన వర్షానికి నేలకొరిగిన వరి పంటలను పరిశీలించారు.మండలం లోని వరి పంటలు నష్ట పోయిన గ్రామాలకు వెళ్లి పంటలు పరిశీ లించారు. ఎర్రగుండ్ల వారి పల్లి గ్రామానికి చెందిన కొండారెడ్డి వరి పంటలను పరిశీలించి జరిగిన నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలను పంపుతామని ఏవో వెంకటరమచారి తెలిపారు. అలాగే మండల వ్యాప్తంగా వర్షానికి పాడైన పంటలను పరిశీలించి ప్రభుత్వానికి, జిల్లా వ్యవసాయ అధికారులకు పంట నష్టాన్ని అంచనా వేసి జరిగిన నష్టాన్ని నివేదికలు పంపుతామన్నారు. ఈ సందర్భంగా వర్షానికి పంటలు నష్ట పోయిన రైతులు మాట్లాడుతూ పంట సాగు చేసి తీరా పంట చేతికొచ్చే సమయంలో వర్షానికి పంట మొత్తం పాడైపోయింది. సూర్య దినపత్రిక ప్రచురించడంతో మండల వ్యవసాయ అధికారులు మా గ్రామానికి వచ్చి, మా పంటలను పరిశీలించి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సూర్య దినపత్రిక యాజమాన్యానికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన సంజీవరెడ్డి అరెస్ట్

పుట్టపర్తి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భార్యతోపాటు కోడలిపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టిన సంజీవరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెట్టారని అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలానికి చెందిన సంజీవరెడ్డి పై ఈ ఏడాది జులైలో పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయింది. ఈ కేసుకు సంబంధించి సంజీవరెడ్డి తిరుపతి సబ్ జైల్ నందు రిమాండ్ లో ఉండగా పుట్టపర్తి అర్బన్ పోలీసులు తిరుపతి నుంచి పీటి వారింట్ ద్వారా పుట్టపర్తి కోర్టుకు తరలించారు. తిరుపతి పోలీసులు సంజీవరెడ్డి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించగా పోలీసులు సంజీవరెడ్డిని పుట్టపర్తికి తెచ్చి కోర్టు నందు హాజరు పరిచారు. ఈనెల 24 వరకు పుట్టపర్తి న్యాయస్థానం సంజీవరెడ్డికి రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు ముద్దాయి సంజీవరెడ్డిని పుట్టపర్తి పోలీసులు తిరిగి తిరుపతి సబ్ జైల్ కు తరలించారు.

## వైద్యాన్ని చేరువచేశాం

### – చంద్ర ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ నిరంజన్ రెడ్డి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** వైద్యాన్ని చేరువచేసేందుకు తమ వంతు కృషి చేస్తామని చంద్ర ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం సాయంత్రం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజాపతినిధుల ప్రోద్బలం తో అమరాపురం ప్రాంతంలో ఎలాంటి వైద్య సేవలు లేకపోవడంతో తాము ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అక్కడి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా వారికి ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉండడంతో వారికి వైద్య చికిత్సలు అందించే ఉద్దేశంతో మూడు రోజులపాటు వారికి వివిధ రకాల వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి అవగాహనతో మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి అందించామన్నారు. వారికి వైద్య సేవల పై అవగాహన లేని తో వారు ఆసుపత్రి వద్ద రాద్ధాంతం చేశారని అప్పటికే వారికి అన్ని శస్త్ర చికిత్సలను చేసేందుకు ఒప్పించామని తెలిపారు. తమ ఆసుపత్రికి రోగులలో ప్రత్యేక గుర్తింపు ఉందని తాము అలాంటి వైద్యం చేయాల్సిన అవసరం లేదంటూ ఆయన స్పష్టం చేశారు. దీంతో ఎలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు.

## కురుమాల మసీదుపై పడిన పిడుగు... ఆస్తి నష్టం



నల్లమాడ, మేజర్ న్యూస్ : తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజానీకం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందు లో భాగంగానే గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో వర్షం పడడంతో పాటు మసీదు పై పిడుగు పడడం జరిగింది. మసీదు పై ఏర్పాటు చేసిన కలశాలు, విద్యుత్ మోటారు, లైట్లు, ఫ్యాన్లు, వైరు ఇతర విద్యుత్ సామగ్రి ధ్వంసం అయినట్లు గ్రామస్తులు తెలిపారు. పిడుగు పడడంతో ఒక్కసారిగా గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. ఎవరికి ప్రాణ నష్టం లేకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం విచారణ నిర్వహించి ఆదుకొని ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నెహ్రూ జీవితం ఆదర్శప్రాయం

### – నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** దేశాభ్యుదయానికై అనునిత్యం పాటుపడిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ భారతదేశానికి మొదటి ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జవహర్ లాల్ నెహ్రూ సుదీర్ఘంగా పదిహేడేళ్లపాటు దేశప్రగతికై విశేష కృషి చేసి దేశ అభిరుద్ధిలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు.పిల్లలపై ఆయన అభిమానానికి గుర్తుగా ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నా రన్నారు. ఆయన చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం



అర్పించే నిజమైన నివాళి అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,సైఫుల్లా బేగ్,అబుసలేహా,లాలూ,డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వర్లు, ఈఈ రాధా కృష్ణ ,డిఈ లు నరసింహులు, ద్రాక్షాయణి, వైసీపీ నాయకులు షేక్ జావిద్,కాకర్ల శీనా,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో కించపరిచే పోస్టులు పెట్టిన వారిని వదిలిపెట్టం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రుల మనోభావాలు దెబ్బతినేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని పద్మశాలి సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహులు అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరమే శ్వర, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియాల కొండ లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పోతుల లక్ష్మినరసింహులు మాట్లాడుతూ అనంత మేయర్ వసీం వైసిపి కార్యకర్తలను సోషల్ మీడియా కేసులతో అరెస్టులు చేస్తున్నారని, వాటికి బయపడమని మా వెనుక జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని చెబుతున్నారన్నారు. ఇప్పుడు అరెస్టులు కాబడిన వ్యక్తులు మిమ్ములను ఆదర్శంగా తీసుకొని నిర్భయంగా మా వెనుక జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని చొప్పమని అన్నారు. అధికారం ఉన్నదని మహిళలు అని కూడా చూడకుండా అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిని వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అక్రమ బియ్యం తరలించే వారికి, నాసిరకం మద్యం వెనుక, గంజాయి రవాణా వెనుక, పేద వాళ్ళ భూములు అక్రమంగా కొట్టేయాలన్న వారి వెనుక కూడా జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని చొప్పుతారా అని ప్రశ్నించారు. ఎవ్వరిని వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. బిఆర్.నాయుడు పై పోసాని చేసిన వాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మినీ గోకులాలు పాడి రైతులకు ఓ వరం

### – ఎంపీడీఓ రఘునాథ్ గుప్త

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మినీ గోకులాలు పాడి రైతులకు వరమని ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మినీ గోకులాలు లబ్దిదారుల సమావేశం నిర్వహించారు.



ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అండగా పశు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అందిస్తున్న మినీ గోకులాలను ప్రభుత్వ నియమాలు మేరకు అనుసరించి నిర్మాణాలు ప్రారంభించినట్లు తెలిపారు. రెండు, నాలుగు, ఆరు ఆవుల యూనిట్ల గా పరిగణించి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో గోకులాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. మండల వ్యాప్తంగా ఇప్పటికే 35 గోకుల నిర్మాణానికై మార్కింగ్ కూడా ఇవ్వడం జరిగిందని, మూడు దశల వారీగా బేస్ మెంట్, రూఫ్ లెవెల్ ఫిజికల్ కంప్లీట్ లతో పూర్తి అవుతుందని లబ్ధిదారులు నిధుల దుర్వినియోగం జరగకుండా నాణ్యమైన నూతన షెడ్ల నిర్మించుకోవాలని సూచించారు. సమావేశంలో ఎపివో మంజుల, ఈసి బాలు, టి.ఏలు గంగాధర్, జహీర్, టీటిఏ హిమాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేంద్ర, లబ్ధిదారులు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జమ్మిమానిపల్లి గ్రామంలో బాలల దినోత్సవం

మడకశిర, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని జమ్మానిపల్లి గ్రామం లో ఉన్న ఎంపీపీ పాఠశాల లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ప్రధాన ఉపాధ్యాయులు సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా తొలుతగా భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర



పటానికి వారు పూల మాలలు వేసి, నివాళులర్పించారు.అనంతరం బాలల దినోత్సవం వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో లో కేకు కట్ చేసి,పిల్లలకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సురేష్, టీచర్ విజయలక్ష్మి, టీ ఎన్ ఏస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు, పూర్వ విద్యార్థులు నవీన్ ,నరసింహ, ఆయా , విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక గ్రాంథాలయం లో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం బాలల దినోత్సవం నెహ్రూ 135 వ జయంతి పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశానికి తొలి ప్రధాని నెహ్రూ అని, జాతీయ నాయకులు చేసిన సేవలను గురించి విద్యార్థులకు గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి వివరించారు .ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి, పాఠశాల , విద్యార్థులు, పాఠకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



## అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌కు ఘన స్వాగతం

పామిడి, మేజర్ న్యూస్ : అహుడా చైర్మన్ టీసీ వరుణ్ పదవీ దక్కించుకొని మొదటి సారిగా అనంతపురము నకు వెళ్తున్న ఆయనకు పామిడిలో జనసేన మండల అధ్యక్షులు



ధనుంజయ జన సైనికులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. గజమాల వేసి సత్కరించారు. ఎద్దులపల్లి సర్కిల్లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి గురువారం ఆయన పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంజినాయక్, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, జనసేన మండల ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, జగదీష్, కార్యదర్శి పెన్న ఓబులేసు, శ్రీనివాసులు, రామాంజనేయులు, లాలూ స్వామి, మురళి, దాఖ్యానాయక్, అర్జున్, రాము, అఫ్జల్ నబి, రసూల్, రవికుమార్, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో మనమే ముందుండాలి

**-నియోజకవర్గంలో ప్రతి కార్యక్త దీనిని బాధ్యతగా తీసుకోవాలి**
**-పార్టీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం ముందుండాలని.. తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్ ఛార్జిలు, ఇతర నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. ప్రాంతాల వారిగా సభ్యత్వ నమోదు ఇప్పటి వరకు ఎంత మేర జరిగిందన్నది అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో తక్కువగా ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నో పోరాటాలు చేసిన తర్వాత అధికారంలోకి వచ్చిందని.. ఇప్పటికే మన బలం ఏంటన్నది దేశమంతా తెలిసిందన్నారు. ఇలాంటి సమయంలో కార్యకర్తలకు అండగా ఉండటానికి పార్టీని మరింత క్రమ శిక్షణతో నడిపించేందుకు సభ్యత్వ నమోదు చాలా కీలకం అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే సభ్యత్వ నమోదు చేయించుకోవచ్చని.. దీని వలన 5లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. అలాగే ఎవరైనా చనిపోతే మట్టి ఖర్చులకు 10వేలు, కుటుంబ పెద్దకు ఏమైనా జరిగితే వారింట్లో పిల్లల చదువులు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ ట్రస్టు తీసుకుంటుందన్నారు. భవిష్యత్ లో ఏవైనా పదవులు ఇవ్వాలన్నా.. వారికి తగిన గుర్తింపు ఉండాలన్నా పార్టీ సభ్యత్వ నమోదు ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. ఇలాంటి విషయాల్ని క్షేత్రస్థాయిలో వివరించి.. మన పార్టీ పై సానుకూలంగా ఉన్న వారితో సభ్యత్వ నమోదు చేయించాలని శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, మహేష్ చౌదరి, మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, బేబీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**-హాజరైన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాతృమూర్తి సరస్వతి...**



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాప్తాడు ఎమ్మె ల్యే పరిటాల సునీతమ్మ మాతృ మూర్తి సరస్వతమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి స్మరించుకున్నారు. ప్రిన్సిపాల్ అమీన బేగం అధ్యక్షతన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మాతృమూర్తి సరస్వతమ్మ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారిని అత్యుత్తమంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు , వక్రత్వ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమీనా బేగం మాట్లాడుతూ విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి నెహ్రూ చేసిన సేవలను గూర్చి తెలియజేసి, విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లలితమ్మ, వైసర్పంచి గంగాధర్ నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ ఎస్ నరసింహులు సుగుణ , సి. సుధాకర్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే చక్కటి విద్య లభిస్తుంది

**- గ్రంథాలయాధికారిని అంజలి సౌభాగ్యవతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టుదల, క్రమశిక్షణతో కూడిన విద్య చక్కటి విద్య లభిస్తుందని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు పాఠకుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అదేవిధంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించుకున్నారు. ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయులు శ్రీనివాసులు బాలల దినోత్సవ సందర్భంగా చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేడు గ్రంథాలయం అందరికీ అందుబాటులో ఉంటూ, నైపుణ్యం తో పాటు విజ్ఞానాన్ని అందిస్తూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. తొలుత పట్టణములో విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, ప్రదీప్, శ్రీనివాసులు, నాగరాజు, సత్యనారాయణ, ముకుంద, గ్రంథాలయ సిబ్బంది శివమ్మ ,రమణ నాయక్, గంగాధర్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**రామగిరి మేజర్ న్యూస్:** జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం అధీనంలో పనిచేయుచున్న శాఖా గ్రంథాలయం రామగిరి నందు గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ సౌమ్యలత, జూనియర్ కాలేజ్ లెక్చరర్ శ్రీ నాగభూషణం ,తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాసులు, పేపర్ శ్రీనివాసులు, గోరంట్ల రామంజి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులపై ఫిర్యాదు... కేసు నమోదు చేసిన పోలీసులు

**-స్టేషన్‌కు వచ్చి వివరాలు అడిగి తెలుసుకున్న శంకర్‌నారాయణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఇంటిలోనికి వైసిపి నాయకులు దౌర్జన్యాంగా ప్రవేశించి ధ్వంసం చేశారన్న ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు బూదివాండ్లపల్లికి చెందిన రంగప్ప పట్టణంలో నివాసం ఉన్నాడని ఈ నెల 9న అతని భార్య నీళ్లు పట్టుకొనుచుండగా అదే సమయంలో వైసిపి నాయకులు బుల్లెట్ బాబు, శ్రీనివాసులతో పాటు మరో గుర్తుతెలియని వ్యక్తి దౌర్జన్యాంగా ఇంట్లోకి ప్రవేశించి టీవిని, సోఫాతో పాటు ఇతర వస్తువులను ధ్వంసం చేయడం జరిగిందని, అలాగే ఇంట్లో వారిని కూడా నానా దుర్భాషాలు చేసినట్లుగా రంగప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అయితే వైసిపి నాయకులపై కేసు నమోదు అయిన విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి శంకర్‌నారాయణ స్టేషన్‌కు వచ్చి సిఐతో కేసు నమోదు చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తమ పార్టీ నాయకులపై వచ్చే ఫిర్యాదులపై నిజానిజాలను విచారించి కేసు నమోదు చేయాలని ఆయన సిఐను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పం చ్ సరోజా నాగేనాయక్, మా జీ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సర్పం చులు అశ్వర్ధరెడ్డి, ప్రభా కర్‌రా వు, మణిశివ శంకర్‌రెడ్డి, గంగప్పతో పాటు ఇత రులు ఆయన వెంట హాజ రయ్యారు.

# పిల్లల మనసులు స్వచ్ఛమైనవి



**రొద్దం, మేజర్ న్యూస్ :** పిల్లల మనసులు స్వచ్ఛమైనవి అందుకే నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని పిల్లలు నెహ్రూకి చాచా అని పిలిచేవారని విశ్రాంతి హెడ్మాస్టర్ లక్ష్మీ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అధికారి హెచ్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి హెడ్మాస్టర్ లక్ష్మీ రెడ్డి, ఉపాధ్యాయులు రామాంజనేయులు, పాల్గొన్నారు. మొదటగా బాలల దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి ప్రతిరోజు వచ్చి పుస్తకాలు చదివి వివేకవంతులు కావాలని అన్నారు. తల్లిదండ్రులకు,చదువు నేర్పే గురువులకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్లో పథకాలు సాధించిన విద్యార్థులు



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని నసన కోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలోని విద్యార్థులు నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్లో పథకాలను సాధించడం జరిగింది. బాల్య దినోత్సవం సందర్భంగా పథకాలు, సర్టిఫికేషన్ ను ముఖ్యఅతిథి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మాతృమూర్తి సరస్వతమ్మ, ప్రిన్సిపాల్ అమీనా బేగం చేతులు మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో మొత్తం 250 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ రంగోత్సవం పోటీలలో పాల్గొనడం జరిగింది. నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆర్ట్ టీచర్ శోభారాణిను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సి సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం...

**-పదవ తరగతి టాపర్ విద్యార్థినికి సన్మానం**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి లోని కేజీబీవీ ఉపాధ్యాయునీలు బాలల దినోత్సవం సందర్భంగా ఉత్తమ విద్యార్థినిని సన్మానించారు. 2023/24 సంవత్సరానికి గాను, పదవ తరగతి పరీక్షలలో 564 మార్కులు సాధించి, పాఠశాల టాపర్ గా నీరుగంటి చందన నిలచింది. ఈ సందర్భంగ గురువారం పాపిరెడ్డిపల్లిలోని కెజీబివి పాఠశాలలో నీరుగంటి చందనను వారి తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం కేజీబివి పాఠశాల ఉపాధ్యాయునీలు చందన, ఆమే తండ్రి నరసింహామూర్తికి వినాయకుడి చిత్రపటాన్ని బహుమతిగా అందించారు.

# క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తుకు పునాది వంటిది

**- లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాలచార్యులు, కార్యదర్శి రమేష్ బాబు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్యత్తుకు పునాది వంటిది అని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేణుగోపాలచార్యులు, కార్యదర్శి రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో సాయి మనోహర్, లయన్స్ క్లబ్ ప్రతినిధుల నడుమ జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నెహ్రూ జన్మదినాన్ని జాతీయ బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నారని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గోషే రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి మురళి గౌడ్, ఇన్చార్జి హెడ్మాస్టర్ రఫీక్, టీచర్లు లలితమ్మ, హరి, నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అనంతపురం గ్రామంలో రెవెన్యూ గ్రామసభ

### – రెవిన్యూ సదస్సులో డిప్యూటీ తాహసిల్దార్ బి.లక్ష్మీ నరసింహ...



మడకశిర రూరల్ న్యూస్:మండల పరిధిలోని ఆర్.అనంతపురం గ్రామంలో రెవిన్యూ గ్రామ సభను నిర్వహించారు.ఈ సభకు సివిల్ సప్లైడిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మీ నరసింహ మరియు పంచాయతీ సెక్రటరీ గ్రామ సర్పంచులు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహసిల్దార్ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలు ఉన్నట్లయితే వాటి వివరాలు తమకు అందజేయాలని అటువంటి సమస్యలను పరిష్కరిస్తామని గ్రామ సభలో తెలియజేశారు.ఈ సభలో పాల్గొన్న గ్రామ ప్రజలు తమ సమస్యల వినతి పత్రాలను డిప్యూటీ తాహసిల్దార్ కు అందజేశారు.ప్రజలు అందజేసిన వినతి పత్రాలను డిప్యూటీ తాహసిల్దార్ స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గ్రామపంచాయతీ సెక్రెటరీ,గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో కెమిస్ట్రీ అధ్యాపకుడు రమేష్ కుమార్ ఉత్తమ ఉ పాధ్యాయుడు గా ఎంపికై అవార్డు అందుకోవడంతో ఆ అధ్యాపకుడుని ఉపాధ్యాయ బృందం గురువారం ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా యుడిగా ఆదర్శ పాఠశాల అధ్యాపకుడు రమేష్ కుమార్ ఎంపికవడం ఎంతో సంతోషదాయకమని ఆ పాఠశాల ప్రిన్సిపల్ అరుణ పేర్కొన్నారు. అకుంఠిత దీక్ష, కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చునని ఆమె తెలిపారు. ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ ఛైర్మన్ మోహియుద్దీన్ శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు

## 57వ గ్రంథాలయ వారోత్సవాలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని శాఖ గ్రంథాలయం నందు గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. మాజీ ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలల వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి తెలిపారు. వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది చాంద్ భాష పాఠకులు పాల్గొన్నారు.

## సచివాలయ సేవలు సకాలంలో ప్రజలకు అందించాలి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సిబ్బంది సకాలంలో అందించాలని, విధి నిర్వహణ పట్ల అంకిత భావం చూపాలని ఎంపీడీవో విజయ భాస్కర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని ముక్తాపురం గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ఎన్పీసీఐ నమోదు నవీకరణను పరిశీలించారు. వీటిపై సిబ్బందికి పలు సూచనలు అందించారు. కార్యాలయంలో సిబ్బంది హాజరు పట్టి పరిశీలించారు.

## మదర్ థెరిస్సా అవార్డు అందుకున్న బుట్టి నాగభూషణం నాయుడు




నల్లమాడ, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లోని పిఆర్సి ఫంక్షన్ హాల్ నందు సోమల రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన థెరిస్సా నేషనల్ అవార్డును ఫౌండేషన్ చైర్మన్ సోమల రాజు చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడుకు అందుకోవడం జరిగింది. సందర్భంగా బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ తనకు ఈ అవార్డు వివరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి అవార్డు మరింత బాధ్యత ఇచ్చిందని వివరించారు. తనకు అవార్డు అందజేసిన సోమల రాజు ఫౌండేషన్ చైర్మన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మండల ప్రజలకు తన వంతు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

# బ్లూ మూన్ పాఠశాలలో బాలల దినోత్సవం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డు లో గంగమ్మ వారి వద్దనున్న బ్లూ మూన్ విద్యాసంస్థల్లో భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి, ఇన్చార్జి హెచ్ఎం మాధవ రెడ్డి, ప్రైమరీ ఇన్చార్జ్ జాఫర్ అలీ హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థులు చేసినటువంటి డాన్సులు, స్పీచ్ లు, డ్రామాలు, కరాటే, కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల చైర్మన్ మంచు శంకర్ మాట్లాడుతూ జాతీయ ఐక్యతకు పునాది పరస్పర గౌరవం, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను అర్థం చేసుకోవడం .బలమైన, ఐక్యమైన దేశాన్ని నిర్మించడానికి ఏకైక మార్గం పరస్పర గౌరవం, సహనం. గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడం. నాగరికత యొక్క నిజమైన పరీక్ష, జనాభా గణన కాదు, నగరాల పరిమాణం కాదు, లేదా పంటలు కాదు – కాదు, కానీ దేశం ఎలాంటి వ్యక్తిగా మారుతుందో..భారతదేశం యొక్క ఐక్యత, సమగ్రత ప్రతి భారతీయుడి ప్రాథమిక కర్తవ్యం. ప్రపంచంలో




జీవించడానికి ప్రమాదకరమైన ప్రదేశం, చెడు వ్యక్తుల వల్ల కాదు, దాని గురించి ఏమీ చేయని వ్యక్తుల కారణంగా, ఒక భాష వ్యాకరణం, భాషా శాస్త్రం కంటే అనంతమైన గొప్పది. ఇది ఒక జాతి, సంస్కృతి యొక్క మేధావికి వాటిని రూపొందించిన ఆలోచనలు అభిరుచుల యొక్క సజీవ స్వరూపానికి కవితా నిదర్శనం. నెహ్రూ మాటలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### – చాచా నెహ్రూ చిత్రపటానికి నివాళులు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని కోటపల్లి, మల్లి రెడ్డిపల్లి, కొర్తికోట,తనకల్లు-2 అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం బాలల దినోత్సవం, తొలి దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కొక్కంటి అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ -2 కళ్యాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ -2 కళ్యాణి మాట్లా డుతూ విద్యార్థులు క్రమశిక్షణ అంకితభావంతో పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు అధిరోహించాలన్నారు. ముఖ్యంగా అంగన్వాడి దశ నుండే ఆట పాటలతో పాటు విద్య మొదటి దశ ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలుగా చేరుకుని తల్లిదండ్రులకు



ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చి ఉత్తమ పౌరులుగా తయారు కావాలన్నారు. మన దేశ జాతి రత్నాల గురించి దేశానికి వారు చేసిన సేవలు గురించి చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, జబీన్ తాజ్, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, గంగ రత్న, శోభన, నిర్మల, శాంత, ఆశా కార్యకర్తలు సుబ్బమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల వ్యాప్తంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వ హించారు. పాఠశాల లో చిన్న పిల్లలతో వేషధారణలో ఏర్పాటుచేసి జూనియర్ డ్రామా తరహాలో పిల్లల పాటలు ఆటలతో డీజే లతో పిల్లలు ఉత్సాహంగా ఉల్లాసంగా నాటకాలను నిర్వహించారు. కొన్ని పాఠశాలలో కేక్ లు కట్ చేసి ఉపాధ్యాయులు విద్యార్థులకు పంచి పెట్టారు. గోపేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు వేమ నారాయణ, సురేష్ బాబు, ప్రధానోపాధ్యాయుడు వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అదేవిధంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయురాల్ల ఆధ్వర్యంలో మిఠాయిలు పంచిపెట్టారు. కుటాలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు చాంప్ల నాయక్ ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టడంతో పాటు. బాలల దినోత్సవం గురించి విద్యార్థులకు తెలియజేశారు. పాత బాలాజీ పాఠశాలలో జూనియర్ డ్రామా చిన్నపిల్లల చేత ఏర్పాటు చేయించి విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకునే విధంగా నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాత బాలాజీ పాఠశాల కరస్పాండెంట్ పోలే స్వర్ణలత, వెంకటరెడ్డి, నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.



## భారీ స్థాయిలో బెల్లం ఊట ధ్వంసం



పుట్టపర్తి మేజర్ న్యూస్: కదిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేసినట్టు శ్రీ సత్యసాయి జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్ పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మండల పరిధిలోని బత్తలపల్లి తాండ, కట్ల తండాలలో దాడులు నిర్వహించి దాదాపు 1120 లీటర్ల నాటుసార తయారీకి ఉపయోగించే ఊటను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ ఏసి ఆదేశాల మేరకు ఏఈఎస్ శ్రీరాములు, కదిరి సీఐ వీరారెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ , జిల్లా ఈఎస్టీఫ్ బృందం, కదిరి స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగిందన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని దబురువారిపల్లి, కొండకమర్ల, ఒడిసి, ఇతర ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గురించి విద్యార్థులకు వివరించి, ఆయనకు చిన్నపిల్లలు, పూలు, అంటే చాలా ప్రీతి అని వివరించారు. అందుకే చాచా నెహ్రూని అంటారని తెలిపారు. అంతకు ముందు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, గౌస్‌లాజాం, చంద్రమౌళి,, రాజు, చంద్రకళ, సిద్దయ్య, విద్యార్థులు ఉన్నారు

# సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను సజావుగా నిర్వహించాలి

## – ప్రేక్షకులకు మంచి క్రీడా అనుభూతిని అందించాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురము మేజర్ న్యూస్** : జిల్లాకేంద్రంలో నిర్వహించే 78వ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ – 2024ను సజావుగా నిర్వహించాలని, ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 78వ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ – 2024కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏపీఎఫ్ఏ) ఆధ్వర్యంలో నవంబర్ 15 నుండి 19 వరకు జరిగే ఈ టోర్నమెంట్ కోసం తుది సన్నాహాల్లో భాగంగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతం చేయడానికి అన్ని సంబంధిత అధికారులు కృషి చేయాలని, ప్రేక్షకులకు మంచి అనుభూతిని కలిగించడానికి అధికారులు కలిసి పనిచేయాలని కోరారు. 78వ సంతోష్ ట్రోఫీ భారతదేశంలోని పురాతన మరియు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లలో ఒకటని, అనంతపురంలో ఈ టోర్నమెంట్ ను నిర్వహించడం స్థానిక ప్రతిభను ప్రదర్శించడానికి , రాష్ట్రంలో క్రీడ



యొక్క ప్రొఫైల్‌ను పెంచడానికి అద్భుతమైన వేదికను అందిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేనియల్ ప్రదీప్ మాట్లాడుతూ ఫుట్‌బాల్‌ను అట్టడుగు స్థాయిలో ప్రోత్సహించడంలో , ఈ ప్రాంతంలో క్రీడ యొక్క భవిష్యత్తును బలోపేతం చేయడంలో ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ప్రాముఖ్యత వహిస్తుందన్నారు. టోర్నమెంట్ విజయవంతమవడమే కాకుండా కొత్త తరం ఫుట్‌బాల్ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచేందుకు జిల్లా అధికారులు, మీడియా, భాగస్వాములు సహకరించాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ చౌబెయి, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోటగిరి శ్రీధర్, కలెక్టర్ వినోద్ కుమార్.వి, , ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ మాంచు ఫెర్రర్, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్ లో ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, అండమాన్ అండ్ నికోబార్ దీవుల ఫుట్‌బాల్ టీంలు పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వేణుమాధవ్, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ సుధాకర్, విశాఖపట్నం జిల్లా జనరల్ సెక్రెటరీ చిన్నబాబు, అనంతపురం జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ పిఆర్ఓ దీపక్ దయానంద్, ఐ.అండ్.పీఆర్ డిఐపీఆర్ఓ గురుస్వామి శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# అట్టహాసంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

## – హాజరైన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, మేయర్ మహమ్మద్ వసీం, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం మేజర్ న్యూస్:** 57వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నగర పాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల జెండాను ఎంపీ ఆవిష్కరించారు. అనంతరం బాలల దినోత్సవం కార్యక్రమాన్ని లైబ్రరీ సమావేశ మందిరంలో నిర్వహించగా, విద్యార్థులకు స్వీట్స్, బిస్కెట్స్, పెన్నులు మొదలైనవి అందజేశారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీని ఎంపీ, జెసి, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రోజు రోజుకి జిల్లా లైబ్రరీ మరింత అభివృద్ధి చెందాలన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయానికి ఏమైనా అవసరం అయితే సహాయం చేస్తామన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ





వరకు నిర్వహించే 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమానంతరం డిజిటల్ లైబ్రరీ, లెండింగ్ రూమ్, పిరియాడికల్ సెక్షన్, కాంపిటీషన్ సెక్షన్, ఆఫీస్ కార్యాలయాన్ని ఎంపీ, జెసి, తదితరులు సందర్శించారు. జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న కార్యక్రమాలు, గ్రంథాలయ పరిస్థితులు, సిబ్బంది వివరాలు మొదలైన అనేక విషయాలు గ్రంథాలయ సెక్రటరీ ద్వారా ఎంపీ అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులకు/ పోటీ పరీక్షల విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# టమోట మండిని పరిశీలించిన డీపీవో

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీలో ఉన్న టామోట్ మండిని జిల్లా పంచాయితీరాజ్ అధికారి (డీపీవో) నాగరాజు నాయుడు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండిలో కూలీలతో మాట్లాడుతూ ప్రతి రోజు ఎన్ని లారీల టామోటలు వస్తాయి.... రోజూ కూలీ గిట్టుబాటు అవుతుందా అని ఆరా తీశారు. అలాగే మండిల నిర్వాహకులతో పంచాయితీకి కడుతున్న పన్నుల గురించి ఆరా తీశారు. అనంతరం అర్బన్ పరిధిలోని రుద్రంపేట పంచాయితీలో నూతన అపార్ట్‌మెంట్‌కు పంచాయతీ వాటర్ పైపులైన్ ఏర్పాటు కోసం ధరఖాస్తు చేసుకోవడంతో ఆపార్ట్‌మెంట్‌ను డీపీవో పరిశీలించి నిర్వాహకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కక్కలపల్లి పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.




# నగరంలో అమానవీయ సంఘటన

## – అప్పుడే పుట్టిన చిన్నారిని చెత్తకుండీలో వేసిన వైనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో అమానవీయ సంఘటన చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన ఆడ శిశువును అరవింద నగర్ లోని చెత్త కుండీలో గుర్తు తెలియని వ్యక్తులు పడేశారు. అటుగా వెళుతున్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని శిశువును పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు.

అయితే అప్పుడే పుట్టిన ఆ శిశువును ఎవరు చెత్తకుండీలో పడేశారన్న అంశాన్ని పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెనుక భాగంలోనే అరవింద నగర్ ఉండటంతో ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన శిశువును చెత్త కుండీలో పడేశారా అన్నా అనుమానం పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని తెలుగుదేశం నాయకులు ముమ్మినేని వెంకటరాముడు తెలిపారు. ఆయన ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల సత్యసాయి జిల్లా మార్పు జరుగుతుందని ప్రజల్లో వదంతులు వ్యాపిస్తున్నాయని వాటిని వమ్ము చేసే విధంగా సత్యసాయి జిల్లా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలనీ కోరినట్లు తెలిపారు. అంతేకాక ఈ నెల 23న సత్యసాయి 99,జయంతికి పుట్టపర్తికి రావాలని కోరానని తెలిపారు. ప్రతి ఏడాది సత్య సాయి జయంతి సందర్భంగా నవంబర్ 23న సత్య సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలో పలువురు దాతలతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వీటితోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, పుట్టపర్తి, తదితర గ్రామాల్లో పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దేశ విదేశాల నుండి ఎంతోమంది సత్యసాయి భక్తులు సత్యసాయి జయంతికి విచ్చేస్తున్న తరుణంలో ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు స్వవ్యంగా సాగే విధంగా చూడాలని వారు కోరారు.



# మీ మేధస్సుకు శభాష్ ఖదీర్ బాషా..!!

**-ప్రపంచంలోనే ఏఎస్ఐని మొదటి సారిగా ప్రారంబించడం అభినందనీయం**

**-మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.. పరిటాల శ్రీరామ్**





**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే మొట్టమొదటిగా ఏఎస్ఐ(ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటలిజెన్స్) అనే మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో 20ఏళ్ల రిజనరీని సీఈఓ షేక్ ఖదీర్ బాషా, గిరిచర్జన్లు ప్రారంబించడం అభినందనీయమని టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. గురువారం సీఈఓ ఖదీర్ బాషా, గిరివర్ధన్లు పరిటాలశ్రీరామ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మీ ఆర్టిఫిషియల్ మేధస్సుకు శబాష్ అంటూ ఖదీర్ బాషాను మెచ్చుకున్నారు. ఖదీరి బాషా ట్రైలోన్ యొక్క సీఈఓ, క్వాంటమ్స్ ఫిజిక్స్ ద్వారా ఆధారితమైన ప్రపంచంలోని మొట్టమొదట ఆర్టిఫిషియల్ సూపర్ ఇంటిలిజెన్స్ ప్లాట్ ఫారంను ఆవిష్కరించి చరిత్ర సృష్టించారు. ఖదీరాబాషా ప్రస్తుతం మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) లో బీటెక్ విద్యార్థిగా కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో అద్భుత విజయం సాదించడంలో ఆయన కృషి మరువలేనిదని పరిటాలశ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సాఫ్ట్వేర్ సహకారంతో విప్లవాత్మక ఏఎస్ఐ, ఏఐసాధించగల సరిహద్దులను నెట్టడానికి మాత్రమేకాకుండా అపూర్వమైన స్థాయి సమస్య-పరిష్కార సామర్థ్యాలను డేటా ప్రాసెసింగ్ వేగాన్ని అన్లాక్చేయడానికి క్వాంటమ్ ఫిజిక్స్ నుంచి సూత్రాలను ఏకీకృతం చేయడానికి ఈ మైక్రో సాఫ్ట్ ఎంతో ఉపకరిస్తుందన్నారు. షేక్ ఖదీరాబాషతోపాటు సింహాద్రి. గిరివర్ధన్, ఎన్కే వర్షన్నాయుడు, కార్తీకతోపాటు ప్రతిభావంతులైన బృందం చేసిన ఉమ్మడి ప్రయత్నమే ఈ మైక్రో సాఫ్ట్ ప్లాట్ఫారానికి ప్రాణః పోసుకుం దన్నారు. ఈ బృందం అద్భుతమైన మేధాసంపత్తిని పెంపొందించుకుని సాంకేతిక పరిజ్ఞానం వాటి భవిష్యత్తును రూపొందించడంలో మరింత అంకితభావంతోపనిచేస్తారని ఆశిస్తున్నామని పరిటాలశ్రీరామ్ ప్రసంశించారు.

# క్రమశిక్షణతో మెలగాలి

**-విద్యార్థి దశ నుంచి నైతిక విలువలు పెంపొందించుకోవాలి**

**-విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ మునయ్య**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రాథమిక స్థాయి నుంచి క్రమశిక్షణతో మెలిగాలి.. నైతిక విలువలు పెంపొందించుకోవడంతో బంగారు భవిష్యత్తు ఉంటుందని విశ్రాంతి డైట్ ప్రిన్సిపల్ మునయ్య విద్యార్థులకు సూచించారు. గురువారం ధర్మవరం పట్టణంలోని జీవానం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంతి డైట్ ప్రిన్సిపల్ మునెయ్య, ఏపీపీయూఎస్ఎంఏ అధ్యక్షులు సుబ్బారెడ్డి, అర్జీటీ చైర్మెన్ తిప్పేస్వామిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. ప్రాథమిక స్థాయి విద్యా విద్యార్థికి ఒక పునాదిలాంటిదన్నారు. జీవితంలో అల్లరి ఉండాలి.. కానీ జీవితాన్నే అల్లరి పాలు చేసుకోవద్దుంటూ విద్యార్థులకు హితువు పలికారు. తల్లిదండ్రులు కోటి ఆశలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. వారి ఆశలను అడియాశలు చేయకుండా ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి అంశాలను గుర్తు 'చేసుకుంటు పట్టుదల, కృషితో చదువుకుని ఉన్నత స్థాయిని అధిరోహించాలని కోరారు. పిల్లల దినోత్సవం యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఎంతో సంతోషంగా ఎదురు చూస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను తోటి విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంప్రాదాయలతో ఆట పాటలకు నృత్యాలు, డ్యాన్సు చేసి అలరించారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థులు కేరింతలు, చప్పట్లుతో మార్మోగింది. మన సంస్కృతి సంప్రాదాలయను మరిచి పోకుండా వివిధ రాష్ట్రాల్లో వేస్తున్న ధరిస్తు వేషధారణ ఆధారంగా విద్యార్థులు అలరించిన పాటలకు తల్లిదండ్రులు మురిసి పోయారు. అనంతరం అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈవో శ్రీకాంత్, సంజీవరెడి, రాధాకృష్ణ, నాగేశ్వరరెడ్డి, ప్రిన్సిల్ ఖలందర్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లి లయోలా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ శంకర్ నాయుడు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం చెరువు

# మొదటి మరువ వద్ద రోడ్డు నిర్మాణానికి చర్యలు

**-బీజేపీ ఇన్చార్జి హరీష్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం చెరువు మొదటి మరుగు వద్ద ధ్వంసమైన రోడ్డు నిర్మాణం కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది గురువారం ఆర్ అండ్ బి అధికారులు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ధ్వంసమైన ఈ రోడ్డుపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని పిర్యాదులు రావడం తో మంత్రి వెంటనే సిబ్బంది తన సిబ్బందికి తెలియజేయడంతో ఆర్ అండ్ బి అధికారులు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు . గత వైకాపా ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురై పాడైపోయిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న పలువురు ద్విచక్ర వాహనదారులు జారిపడుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు నిర్మాణం కోసం ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులతో అంచనా వేయాన్ని అడగగా రూ. 40 లక్షల అవుతుందని వారు తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాల్సిందిగా మంత్రిగారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, మున్సిపల్ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.



# పిఎబిఆర్ నుంచి కునుకుంట్ల కుంటకు నీరివ్వండి

**-ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు గ్రామస్థుల విజ్ఞప్తి**

**-స్వయంగా గ్రామానికి వచ్చి పరిశీలిస్తానని హామీ**

**ధర్మవరం మేజర్ న్యూస్:** తాడిమర్రి మండలం కనుకుంట్ల గ్రామంలో నీరు లేక నిర్జీవంగా మారిన కుంటకు పీఏబీఆర్ ద్వారా నీరు ఇవ్వాలని గ్రామస్థులు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయానికి గ్రామస్థులు తరలివచ్చి శ్రీరామ్ ను కలిశారు. గత కొన్నేళ్లుగా కుంటలో నీరు లేక భూగర్భజలాలు ఇంకిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. పీఏబిఆర్ కుడి కాలువ తాడిమర్రి మండలంలో ఉన్నప్పటికీ నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈసారి ప్రాజెక్టుల్లో నీరు ఉన్న నేపథ్యంలో కనీసం ఈ ఏడాదైనా కాల్వకు నీరు ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పరిటాల శ్రీరామ్ వాస్తవంగా కునుకుంట్లకు నీరు వచ్చే మార్గాలను తానే స్వయంగా గ్రామానికి వచ్చి పరిశీలిస్తానని చెప్పారు. శుక్రవారం రోజు గ్రామానికి వచ్చి పరిస్థితి చూసి కచ్చితంగా జలవనరుల శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సంద రాఘవ, గిర్రాజు పద్మనాభం, న్యాయవాది సూర్య ప్రకాష్ రావు తోపాటు తాడిమర్రి చెందిన టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## 16న కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నా



**ధర్మవరం మేజర్ న్యూస్:** అంగన్వాడీ వర్కర్అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని ఈనెల 16న కలెక్టరేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, అంగన్ వర్కర్స్, హెల్పర్స్ ప్రాజెక్టు అద్యక్షురాలు సరస్వతిలు పిలుపునిచ్చారు.స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఐసీడీఎస్కు నిధులు పెంచాలని 42 రోజుల సమ్మెకాలం లోగత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఇప్పుడున్న ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కో కన్వీనర్లు అయుబ్బాన్, ఎల్ ఆదినారాయణ,అంగన్వాడీలు దీనా, పోతక్క, అనిత పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రూఆప్ చార్జీలు తగ్గించాలంటూ సీపీఎం ధర్నా

**ధర్మవరం మేజర్ న్యూస్:** విద్యుత్ ట్రూఆప్ చార్జీలు వెంటనే తగ్గిం చాలంటూ నీపీఎం, రైతు సంఘం, సీఐటీయూ నాయకులు గురువారం తహసీలార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లిపెద్దన్న మాట్లాడతూ.... కూటమి ప్రభుత్వం ఎన్నికల ముం దు విద్యుత్ చారీలు పెంచమని చెప్పి ప్రస్తుతం ట్రూఆప్ చార్జీలు పెంచడం దారుణమన్నారు. ఇప్పటికే నిత్యావసర, కూరగాయల ధరలు అమాంతంగా పెరిగి పోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతుంటే విద్యుత్చార్జీలు పెంచి మరో భారం మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు అదేవిధంగా ఉచిత ఇసుక అమలు చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాల, ఇ, మహిళలపై అత్యాచారాలు, దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అం దజేయాలని తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లితే అక్కడ అధికారులు గ్రామసభలకు వెళ్లడంతో ఆ వినతిపత్రాన్ని గోడకు అతికించారు. ఈ కార్యక్రమం లోసీపీఎం సీనియర్ నాయకులు ఎస్ హెచ్ బాషా, సీపీఎం పట్టణ కార్యదర్శిమారుతి, సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్ ఎల్ ఆదినారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, నాయకులు కదిరెప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అవార్డు అందుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సేవకుడు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సేవకుడు సత్య నిర్ధారణ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరి వద్ద మన్ననలు పొందుతున్నాడు. ఈ సందర్భంగా బెంగళూరులోని సోమల రాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా రాయచోటి నందు చిల్డ్రన్స్ డే సందర్భంగా డాక్టర్ సత్య నిర్ధారణకు సీనియర్ సిటిజన్ హెల్త్ యాక్టివిటీస్ నేషనల్ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత రాజు మాట్లాడుతూ సత్య నిర్ధారణ సేవా రంగంలో విశేష సేవలను అందించడం వలన వారి యొక్క సేవలను గుర్తించి అవార్డుతో పాటు ఘనంగా సన్మానించడం నిజంగా సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. సాధారణ వైద్య శిబిరాలు, వృద్ధుల కోసం ఆరోగ్య నిర్వహణ, దీర్ఘకాలిక వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించుట, అతి తక్కువ ఫీజుతో ఫిజియోథెరపీని నిర్వహించుట, బత్తలపల్లి లో వృద్ధుల వైద్యాశ్రమమును కూడా నిర్వహించుట లాంటివి చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. తెలుగు కవిగా, రచయితగా, వైద్యునిగా అతనకు అతనే సాటి అని తెలిపారు. తదుపరి డాక్టర్ సత్య నిర్ధారణ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు లభించడం సంతోషంగా ఉందని, ప్రజలకే అంకితం చేస్తున్నట్లు వారు తెలిపారు.

### తెలుగు సాహితీ శిఖరం

# కవికాకి కోగిర జైసీతారామ్ శతజయంతి






**రొద్దం, మేజర్ న్యూస్ :** స్థానిక కోగిర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా కవికాకి కోగిర జైసీతారామ్ సేవాట్రస్ట్ అధ్యక్షులు కోగిర జయచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో కవికాకి కోగిర జైసీతారామ్ శత జయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ప్రజాకవి ఏలూరి యంగన్న, సత్యసాయి జిరసం అధ్యక్షులు జాబిలి చాంద్ భాష, కోనాపురం ఈస్వరయ్య, పెనుకొండ మాజీ సర్పంచ్ కె.శ్రీనివాసులు, ప్రముఖ కథా రచయిత సడ్లపల్లె చిదంబర రెడ్డి, సిరికల్చర్ డిపార్ట్ మెంట్ కె. నాగార్జున, పెనుకొండ త్రిపుర రిసార్ట్స్ అధినేత డా.గోపీనాథ్, సాహితీ స్రవంతి హరి పాల్గొని ఉదయం 9-30 గం లకు ఉపాధ్యాయులు, తల్లితండ్రులతో కలిసి కోగిర గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తదనంతరం జరిగిన శతజయంతి ఉత్సవంలో సభాధ్యక్షత వహించిన ప్రజాకవి ఏలూరి యంగన్న మాట్లాడుతూ పద్యం అంటే సంస్కృత పదబందం కాదని, సాహిత్యం అంటే పాతపురాణాలను వల్లె వేయటం కానే కాదని, నిజ జీవిత పోరాటాన్ని వాడుక పదాలతో పద్యంలో చూపిన పద్య కవి అసలు సిసలైన ఉపాధ్యాయుడు, ఆధునిక భావాలతో సమాజాన్ని జాగృత పరిచిన నిజమైన సాహితీ కారులు, మన కవి కాకి. సొంత ఊరిపేరునే ఇంటిపేరుగా మలచుకున్న కోగిర జైసీతారాం అని అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ నిరుపేద యాదవ కుటుంబములో పుట్టిన కోగిర జైసీతారాం,చిన్నతనమునుండి కష్టాల జీవితమును గడిపారు. చిన్నతనంలోనే మేకలు మేపారు. కటిక దారిద్ర్యాన్ని అనుభవించారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు కోగిరగ్రామంలోనే చదువుకున్నారు. అనంతపురం మున్సిపల్ పాఠశాలల్లో ప్రాథమికోన్నత విద్యాభ్యాసము చేసి, 8వ తరగతి వరకు చదువుకొన్నారు. హయ్యర్ గ్రేడ్ టీచర్ గా శిక్షణ పొంది ఆ తరువాత ఉపాధ్యాయుడయ్యారు. కోనాపురం, నడింపల్లె, బొంతలపల్లె, కోగిర, రామగిరి మొదలైన ప్రాంతాలలో ఒకటవ తరగతి ఉపాధ్యాయుడిగా, ఏకోపాధ్యాయుడిగా 1949-85 మధ్యకాలంలో పనిచేశాడు. ఆయన ఏ గ్రామములో పనిచేసినా, ఆ పాఠశాల యందు గోడలపై, సొంత ఖర్చులతో వర్ణమాల (అ,ఆ లు) గుణింతాలు- ఒకటి రెండు - ఎక్కాలు వారములు, నెలలు, సంవత్సరాలు రంగురంగుల పెయింట్లతో వ్రాసేవారు. వీరు చిత్రలేఖనం నందు కూడా నేర్పరులు కనుక నల్లబల్లపై చిత్రవిచిత్రమైన బొమ్మలు వేస్తూ, బాలగేయాలను పాడుతూ, అభినయిస్తూ, అప్పుడప్పుడు చిన్న చిన్న నాటకాలను రచించి బాలలచేత ప్రదర్శింపజేస్తూ, చిన్నారులలోని సృజనాత్మకతను వెలికితీత మెరుగులు దిద్దేవారు. పల్లెలలో పేద ప్రజల నడుమ నిత్యము కలిసిమెలిసి తిరుగుతూ ఆ ప్రజాజీవితాన్ని, భాషను, ఆచార వ్యవహారాలను, వారి జీవితానుభవాలను పూర్తిగా తన రక్తంలో జీర్ణించుకుని వారికోసం వారి భాష, పలుకుబడులతో కవిత్వం అల్లి ప్రజాకవిగా నిలిచాడన్నారు. ప్రముఖ కథారచయిత సడ్లపల్లె చిదంబర రెడ్డి, కోనాపురం ఈస్వరయ్య, పెనుకొండ మాజీ సర్పంచ్ కె.శ్రీనివాసులు, సిరికల్చర్ డిపార్ట్ మెంట్ కె.నాగార్జున మాట్లాడుతూ కోగిర జైసీతారాం గారి ప్రాథమిక విద్యలోని శతక వాఙ్మయ ప్రభావం వలన ఆయనకు ఆచిన్న వయసులోనే ఆటవెలది, తేటగీతల అల్లిక అలవాటై తోటి వారికి వినిపించేవారట. పిల్లలకెపుడూ వేడుకా, వినోదం కావాలి. అందుకు అభినయంతో కూడిన పాటలు కావాలి. భాషే మానసిక వికాసానికి మూలమనినమ్మి, పాటలు రాయడమూ, పాడడమూ ఆయన ప్రవృత్తిగా స్వీకరించారు. మట్టి వాసన తెలిసిన వాడు. పల్లె మనసుల మనసెరిగినవాడు. చిన్నతనంలోనే మేకలు మేపి కష్టాలను చవి చూచినవాడు. పల్లె ప్రజల జీవనశైలి తెలిసినవాడు. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో నివశించిన కవి. కరువు ప్రాంతం లో సాహిత్య బతుకు బండిని లాగిన వాడు. మనసున్న మన కవి ,పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలిపిన కవి. కోగిర జై సీతారామిరెడ్డి. అని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను కోగిర జైసీతారామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.విధ్యార్థుల సాస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీలలో గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులు అందజేసారు. ట్రస్టు అధ్యక్షులు కోచిర జైసీతారామ్, ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, వెంకటేశులు, పోతులయ్య, రమేష్, హసీనా, విధ్యార్థులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### జూడో ఛాంపియన్ షిప్‌లో మెరిసిన

## పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థులు..



**రామగిరి మేజర్ న్యూస్:** పెనుగొండ రూరల్ లెవెల్ జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో రామగిరి మండలంలోని పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 13వ తేదీన పెనుగొండ రూరల్ లెవెల్ ఛాంపియన్షిప్ పోటీలను మండలంలోని పేరూరు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎస్డివో మరియు రామగిరి మండల విద్యాశాఖ అధికారి హాజరు కావడం జరిగింది. ఈ పోటీలలో పెనుగొండ జోన్ పరిధిలోని పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ మొదటి స్థానాన్ని పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలలో పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాలలోను అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచారు అని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్ చంద్రకళ ,అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఎన్ విజయ్ కుమారి ,పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టనంలో శ్రీ కృష్ణదేవారాయ జూనియర్ కళాశాల మరియూ ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాళ్ళు భక్తవత్సలం మరియూ విజయలక్ష్మి ల అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓ లు ఆజాద్, రఘునాథరెడ్డి మరియూ బాలమోహన్ గార్ల పర్యవేక్షణలో కాశాలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మొట్టమొదట ప్రధానమంత్రిగా పదవిని చేపట్టి భారత ఆర్థికాభివృద్ధిని పెంపొందింప చేయడానికి పంచవర్ష ప్రణాళికలను అమలు పరిచిన తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అని, దేశ ప్రగతికి ఆర్థిక సంస్కారణలను అమలుపరుస్తూ దేశాన్ని అబివృద్ధి పథం వైపు నడిపిన సంస్కర్త, అలాగే నెహ్రూకు పిల్లలంటే అమితమైన ప్రేమ కలవాడని, నేటి పిల్లలే రేపటి పౌరులుగా అభివర్ణించిన వ్యక్తి అని కొనియాడారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు నెహ్రూకి నివాళులను అర్పించి ఆయన ఘనతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కంచి సముద్రం గ్రామంలో గ్రామసభ



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రత్యేక గ్రామసభను స్థానిక తహసిల్దార్ సౌజన్య లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచిసముద్రం పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలను ఫిర్యాదుపూర్వకంగా తహసిల్దార్ సౌజన్య లక్ష్మికి అందజేశారు. కంచి సముద్రం పంచాయతీ పరిధిలో హౌసింగ్ కు సంబంధించి 2 ఫిర్యాదులు పెన్షన్ కు సంబంధించి 13 ఫిర్యాదులు సర్వేకు సంబంధించి ఫిర్యాదు అందడం జరిగిందని వీటిని ఆయా సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తహశీల్దార్ సౌజన్య లక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచి సముద్రం గ్రామ ప్రజలు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### దేశం గర్వించదగ్గ నేత

# మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ

**-జయంతి వేడుకలలో డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ఎంహెచ్ ఇనయతుల్లా ఆధ్వర్యంలో గురువారం భారత దేశ మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్థానిక పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇనాయతుల్లా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ నేత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించామన్నారు. నెహ్రూ శాస్త్రీయ పురోగతి, సమానత్వం, విద్య మరియు ఆధునికత యొక్క మార్గాన్ని నడిపించాడన్నారు. పారిశ్రామికీకరణ పితామహుడిగా మరియు పంచవర్ష ప్రణాళికల స్థాపకుడిగా నవ భారతదేశాన్ని నిర్మించే గొప్ప పనికి పునాది వేశారని కొనియాడారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని నమ్మి వారిలో స్ఫూర్తి నింపేందుకు నిరంతరం శ్రమించారు. దేశం గర్వించదగ్గ నేత పండిట్ నెహ్రూ జీవితం మరియు విజయాలు మనందరికీ స్ఫూర్తినిచ్చాయన్నారు. నెహ్రూ జయంతిని బాలల దినోత్సవం రోజున శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయ

## వారోత్సవములు ప్రారంభం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయము నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల గ్రంథాలయ అధికారి సి. జయసింహరాజు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా నవంబర్ 14 నెహ్రూ 135 వ జయంతిని పురస్కరించుకొని నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన భారతదేశనికి తొలి ప్రధానిగా చేసిన సేవలను గురించి విధ్యార్థులకు వివరించడం జరిగినది. చివరగా పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సి.జయసింహ రాజు, పాఠశాల విధ్యార్థిని, విధ్యార్థులు, గ్రంథాలయ పాఠకులు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

### ఆర్‌డిటి, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో

# బాలల దినోత్సవం




**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో స్థానిక జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి మరియు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాగంగా చిన్నారులు నూతిమడుగు గ్రామ కూడలిలో మానవహారంగా ఏర్పడి బాలల పరిరక్షణ మన అందరి భాద్యత అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ, తహసిల్దార్ బాలకిషన్, మండల వైద్యాధికారి ప్రసన్న కుమార్ విచ్చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కుడా తమ హక్కులను మరియు భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యన్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ కంబదూరు మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలముగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరుతూ అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ బాలల హక్కుల దినోత్సవంలో ప్రభుత్వం బాలలకు కల్పించిన ప్రధానమైన హక్కులు 1.జీవించే హక్కు 2.అభివృద్ధి చెందే హక్కు 3.రక్షణ పొందే హక్కు 4.భాగస్వామ్యపు హక్కు ఈ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలని కోరుతూ ముందుగా నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాసం పోటిలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి,ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు, మహిళా పోలీసు కుమారి, న్యాయ విద్యార్థి ప్రవీణ్ కుమార్, విద్యా కమిటి ఉపాధ్యక్షులు ప్రసాద్, గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, స్వచ్ఛంద కార్యకర్తలు రమేష్, రామన్న, అంగనవాడి కార్యకర్తలు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

### ఉరవకొండలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు

## ఘనంగా బాలల దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప, జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి అన్నారు. గురువారం శాఖ గ్రంథాలయం ఉరవకొండలో మొదటి రోజు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ఈశ్వరప్ప, సెంట్రల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అపార పుస్తక సంపద ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బయట ఎక్కడ లభించని పురాతన పుస్తకాలు గ్రంథాలయంలో మాత్రమే అందుబాటులో ఉంటాయని గుర్తు చేశారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం మనందరి బాధ్యత అని గ్రంథాలయ ఉద్యమకారులైన ఎస్సార్ రంగనాథన్, కొల్లూరు సుబ్బారావు, అయ్యంకి వెంకటరమణయ్య మొదలగువారు కృషితోనే ప్రస్తుతం అన్ని గ్రంథాలయాలు ఏర్పడ్డాయని తెలిపారు. అలాగే తనకు సాహిత్యం మీద మక్కువ గ్రంథాలయం ద్వారానే పెరిగిందని, ప్రతి పుస్తకానికి ఒక పాటకుడు ఉండాలని ఉన్నారు. టెక్నాలజీ ఎంత పెరిగిన పుస్తకం విలువ మాత్రం తగ్గలేదని గుర్తు చేశారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రకాల పుస్తకాలు చదవాలని, ఏ ఒక్క పుస్తకం తక్కువ కాదని, చిన్న పుస్తకం చదవడం ద్వారా ఎంతో జ్ఞానం సంపాదించుకునే వేసులుబాటు ఉంటుందని అవగాహన కల్పించారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నవంబర్ 14 నుంచి 20 వరకు పలు రకాల పోటీలు నిర్వహించనున్నట్లు, ప్రతి విద్యార్థి ఆసక్తిగా పాల్గొని విజేతలుగా నిలవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి, పి ఈ టి మారుతి ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

### ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు పాటశాల స్థాయి నుంచే గ్రంథాలయాలకు రావడం అలవాటుగా చేసుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె. సురేష్ బాబు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని శాఖ గ్రంధాలయం విడపనకల్లులో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ప్రారంభ వేడుకలను గ్రంథపాలకులు మీనుగ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె. సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని శాఖ గ్రంథాలయంలో సరస్వతి దేవి, వినాయకుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చాచా నెహ్రు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయానికి హాజరు కావడం దినచర్యగా భావించాలన్నారు. ఇక్కడ లభించే విలువైన పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని గుర్తు చేశారు. గ్రంథాలయాల్లో వార్తాపత్రికలతోపాటు విజ్ఞానాన్ని పెంచే ఎన్నో రకాల విలువైన పుస్తకాలు లభిస్తాయని వాటిని బాగా చదివి విషయపరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఇక్కడ లభించే విజ్ఞానం భవిష్యత్తు లో తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని గుర్తు చేశారు. నవంబర్ 20 వరకు నిర్వహించే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వాటిలో విద్యార్థినీ విద్యార్థులు విధిగా పాల్గొనాలని గ్రంథాలయ అధికారి మీనుగ శ్రీనివాసులు కోరారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని గ్రంథాలయ పాలకులు ఎం. శ్రీనివాసులు 600 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పెన్నుల తో మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున, షా అలీ, శ్రీ కంఠం, విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు

### కన్నుల పండువగా బాలల దినోత్సవ కార్యక్రమం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండల వ్యాప్తంగా గురువారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు విలువల బడుల్లో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీరాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ టీ రాజు, హెడ్మాస్టర్ సుశీలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలలదినోత్సవ కార్యక్రమంలో చాచాజి చిత్రపటానికి పూలమాలలు వేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రమాదాలు జరిగితే తక్షణమే వారికి సహాయం అందించడం వల్ల సహాయం చేసిన వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదనే ప్రదర్శనతో పాటు గుండెనొప్పి వచ్చినప్పుడు మనం చేయాల్సిన ప్రథమ చికిత్స ప్రదర్శించిన నాటికలు బాగా ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మారుతి, రంగనాయకులు, హనుమంత రాయుడు, లక్ష్మణమూర్తి, యామిని, తేజస్విని, సౌమ్య, శిల్ప, కేరళ ఉపాధ్యాయులు చిన్ను, ప్రణీత మరియు ఎస్ కె చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు ఆయా పాఠశాలలోని విలువలబడి ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రారంభమైన గ్రంథాలయ సంస్థ వారోత్సవాలు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 2024 నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా జరుగుచున్నవి అని గ్రంథాలయాధికారి విజయభాస్కర్ తెలిపారు. గురువారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం జరిగినది. అర్జున్ నాయక్ ప్రిన్సిపాల్ గ్రంథాలయం వారోత్సవాలు సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. అర్జున్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు , ప్రజలు సెల్ ఫోన్ వాడకం తగ్గించి పుస్తక పఠనం పెంచుకోవాలి. విద్యార్థులు మీ కలలను నెరవేర్చుకునేందుకు గ్రంథాలయమును ప్రతినిత్యం తప్పక సందర్శించి విజ్ఞానాభివృద్ధి గావించుకొనవలెను అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ , గ్రంధాలయ అధికారి విజయభాస్కర్ , నాగరాజు,ఈశ్వరయ్య, ముసలన్న, రామాంజనేయులు, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

### దళిత మహిళ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలి



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామం ఎస్సీ మాదిగ కులానికి చెందిన టి లక్ష్మీదేవి భర్త టి. వెంకటేష్ కుటుంబంపై అదే గ్రామానికి చెందిన హాజీవలి, మౌలా భాష, వన్నూరప్ప, నారాయణ, శ్రీనివాసులు అగ్రకులాలకు చెందిన వీరు గత కొన్ని నెలల నుండి గ్రామంలో నివాసముంటున్న దళిత కుటుంబం పై పగబట్టి నిత్యం వేధింపులు గురిచేస్తూ మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వేధింపులపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు రెండు దపాలుగా వారిపై ఫిర్యాదు చేసిన పోలీస్ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ సంఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని గురువారం కూడేరు పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ సీఐ శివ రాముడు కలిసి వినతి పత్రం అందజేసినట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మండలంలోని దళితులు పై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని సిఐ శివరాముడిని కోరమన్నారు. ఈ సందర్భముగా బాధ్యతలు లక్ష్మీదేవి కుటుంబానికి పోలీసు భద్రత హామీ ఇవ్వడం జరిగింది అని నాయకులు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, లక్ష్మన్న, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు వసంతకుమార్, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర సెక్రెటరీ, రాజేష్, ఎస్సీ స్టేటస్ ఫోరమ్ నాయకులు మీనుగా రామాంజనేయులు, ముత్యాలు, వెంకటేష్, విజయ్, బాదిత కుటుంబ సభ్యులు లక్ష్మీదేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సన్ రైజర్స్ పాఠశాలలో బాలల దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, విశ్రాంతి ఉపాధ్యాయుల సిరిపురం నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులు అన్న సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. భారతదేశ తొలి ప్రధానిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జీవిత విశేషాలు, దేశానికి చేసిన సేవలను గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ చాచా నెహ్రూ అడుగుజాడల్లో నడవాలని కోరారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన, తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకునే కొడుకు నాటిక తల్లిదండ్రుల హృదయాలను కలచివేసింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణం, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రామేశ్వరుని ఆలయంలో విశేష పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శివునికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని పురోహితులు తెలిపారు శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుంచి శివుని మూల విరాట్ కు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారని, సాయంత్రం లక్ష కార్తీక దీపోత్సవం, జ్వాలా తోరణం నిర్వహిస్తారని, కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రామేశ్వరాలయం ఆవరణంలో గౌరీ దేవి విగ్రహము పెట్టి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, మూడో రోజు ఆదివారం గౌరీదేవి నిమజ్జన కార్యక్రమం ఉంటుందని, గౌరీ దేవి విగ్రహదాత కెబి నాగరాజు అని పురహితులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమం పాల్గొని శ్రీ రామేశ్వరుని కృప పొందగలరని విన్నవించుకుంటున్నారు.



## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంథాలయము నందు కూడా గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా సిఆర్‌పి రఘుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి కమ్మన్న ప్రథమ శ్రేణి గ్రంథాలయాధికారి మరియు రఘు కుమార్ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉదయం చాచా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి కార్యక్రమం నకు హాజరైన బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేశ మెదటి ప్రధాని శ్రీ పండిట్ జవహరలాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా నేడు బాలల దినోత్సవమును జరుపుకుంటున్నామని అయన నేటి బాలురే రేపటి పౌరులు అని నిత్యం దేశ భవిష్యత్ వారి చేతుల్లోనే ఉందని తెలిపేవారని, కావున పిల్లలు గ్రంథాలయాలను ఉపయోగించుకొని మంచి పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సహా గ్రంథాలయాధికారిని హేమలత రికార్డు అసిస్టెంట్ రాము, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### ఉరవకొండ తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిం చేందుకు తమ వంతు బాధ్యత వహించి, వాటి పట్ల ప్రత్యేక చొరవ తీసుకుంటామని తాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తెలిపారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామ సచివాలయంలో గురువారం తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామానికి సంబంధించి రెవెన్యూ సమస్యల దరఖాస్తులను అన్నింటిని కార్యాలయానికి చేర్చితే వాటికి ఆమోదం తెలుపుతామని భరోసా కల్పించారు. లత్తవరం, లత్తవరం తండా చౌక ధాన్యపు డీలర్లు ఏవైనా సమస్యలు ఉన్నట్లు తెలిపితే వాటికి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. గ్రామం నుంచి ఎంతమంది రైతులు, పశు పోషకులు గోకులం షెడ్ల నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకున్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వే వివరాలను సచివాలయ సిబ్బందిని అడిగి వాటి పురోగతికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వంకలపాటి లక్ష్మి, లత్తవరం గ్రామ ఉపసర్పంచ్ సుంకమ్మ, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ చౌక దుకాణం డీలర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అహుడ చైర్మన్‌కు ఘనస్వాగతం



**గుత్తి, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా అహుడ చైర్మన్ టి.సి వరుణ్ కు టీడీపీ నాయకులు జనసేన నాయకులు గురువారం ఘనస్వాగతం పలికారు. జనసేన నాయకుడు అహుడ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి మెదటి సారి అనంతపురం జిల్లాలో అడుగుపెట్టిన సందర్భంగా గుంతకల్లు నియోజక వర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన సోదరుడు గుమ్మ నూరు నారాయణ, జనసేన నియోజకవర్గ అద్యక్షులు వాసగిరి మణికంఠ జిల్లా సరిహద్దుల్లో ఘనస్వాగతం పలికి టిడిపి నాయకులు, జనసేన నాయకు లు అభినందించారు. అనంతరం మండలంలోని కరిడికొండ సమీపంలో ని బాటసుంకలమ్మ అలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో అహుడ చైర్మన్‌గా బాధ్యత అప్పచేప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల సహకరంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు యంకే చౌదరి, చికెన్ శీనా, ప్రతాప్, జనసేన నాయుకులు నాగయ్య రాయల్, పాటిల్ సురేష్, ఓబులేసు, బిజెపి నాయకులు తిమ్మారెడ్డి, అకుల శ్రీనివాసులుతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు అరికట్టడం సామాజిక బాధ్యత

### లింగ వివక్షను నిర్మూలిద్దాం... ఆడబిడ్డలను చదవనిద్దాం

### ఆరోగ్య విద్యా బోధకులు యు.వెంకటరమణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు నేరమని, ఆడపిల్లలకు చిన్న వయస్సు లోనే పెళ్లిళ్లు చేయడంతో వారి పట్ల అవి ఎన్నో రకాల అవరోధాలు, అనర్థాలకు దారితీస్తాయని, బాల్య వివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని పెద్ద కౌకుంట్ల ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి వి అనికేత్, డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో గురువారం పెద్ద కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెల్త్ ఎడ్యుకేటర్ యు. వెంకటరమణ విద్యార్థులకు గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం, బేటి బచావో, బేటి పడావో, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే నష్టాలు పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు మాట్లాడుతూ స్త్రీ పురుష నిష్పత్తిలో గణనీయమైన తేడా ఉన్నదని, స్త్రీల నిష్పత్తి తగ్గడానికి ప్రధాన కారణం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మగ పిల్లవాడే వారసుడు, వంశోద్ధారకుడు అనే అపోహలు, మూఢనమ్మకాలు బలంగా నాటుకుపోవడమేనని తెలిపారు. మీరు నేటి బాలురే రేపటి పౌరులు కాబట్టి మీ తల్లిదండ్రులను, మీ కుటుంబాన్ని, సమాజాన్ని మార్చాల్సిన బాధ్యత ఉందని సూచించారు. పి సి పి ఎన్ డి టి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి జైలు శిక్ష తో పాటు జరిమానా విధించబడుతుందని చెప్పారు. తల్లిదండ్రులు ఆడబిడ్డను వారసురాలుగా స్వీకరించినప్పుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానమవుతుందని, కాబట్టి మీరే కుటుంబ సభ్యులను, సమాజాన్ని చైతన్య పరచాలని అవగాహన కల్పించారు. నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నప్పటికీ చిన్న చూపు చూడరాదని, వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించాలని, స్త్రీల నిష్పత్తిని పెంచడం కోసం వారి యొక్క ప్రాముఖ్యతను పెంచడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భేటీ బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని 2015 జనవరి 22న ప్రారంభించినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆడబిడ్డను కాపాడుకుందాం, ఆడబిడ్డలు



చదవనిద్ధం, అదేవిధంగా స్త్రీల నిష్పత్తిని పురుషులతో సమానంగా ఉండాలని నినాదంతో ముందుకెళ్లాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సమాజంలో స్త్రీల పాత్ర విలువైనదని, మానవజాతి మనుగడకు ఎంతో ఉపయోగపడుతున్నదని, అటువంటి స్త్రీని అనగదొక్కడమే కాకుండా అవమానిస్తున్నారని వివరించారు. బృన హత్యలకు పాల్పడి సమాజా న్ని అమ్మలేని అనాథగా మారుస్తున్నారని చెప్పారు. సమాజానికి స్త్రీ భార్యగా, తల్లిగా, సోదరిగా కావాలి, కూతురు మాత్రం అవసరం లేదన్న ఆలోచన సరైనది కాదని తెలిపారు. బాలికలు కూడా బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత చదువులు అభ్యసించి మంచి ఉద్యోగాల్లో చేరాలని చెప్పారు. కొంతమంది బాలికలు చిన్న వయసులో ప్రేమ వ్యవహారాల జోలికి వెళ్లడం ద్వారా తల్లిదండ్రులు అభద్రతాభావంతో చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారని, దీంతో మాతా శిశు మరణాలు సంభవించడమే కాకుండా స్త్రీల సంఖ్య కూడా తగ్గిపోతున్నదని మార్గనిర్దేశం చేశారు. ఆడబిడ్డను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, గౌరవిద్దాం అని నినదించారు. ఈ కార్యక్రమంలో స్త్రీల యొక్క వివాహ వయస్సు కూడా అవగాహన కల్పించారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం వలన వివిధ రకాలైన అనారోగ్య సమస్యలు ఏర్పడడమే కాకుండా మాతా శిశు మరణాలు అతి అధికంగా సంభవిస్తాయని, కాబట్టి ఆడపిల్లలు బాగా చదువుకున్నట్లయితే తల్లిదండ్రుల వివాహం తొందరగా చేరని, ప్రతి ఒక్కరూ చదువుపై అవగాహన పెంచుకొని, నిర్ణీత వయసులో పెళ్లిళ్లు చేసుకుంటే అన్ని రకాల శ్రేయస్కరమని ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న లక్ష్మి, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, ఏఎన్‌ఎం నీలావతి, అంగన్వాడీ కార్యకర్త భారతి, ఆశా కార్యకర్తలు మహాదేవి, ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరిగిన చొక్కా అయినా తొడుగు... ఓ మంచి పుస్తకం చదువు

### ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ



**శెట్టూరు, మేజర్న న్యూస్ :** చిరిగిన చొక్కా అయినా వేసుకో ఓ మంచి పుస్తకం చదువు అని ఓ కవి చెప్పిన మాటలను వింద్యార్థులకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తెలియజేశారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా శెట్టూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కేజీబీవీ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 100మంది విద్యార్థులకు భారత దేశంలో లోనే అత్యధికంగా అమ్ముడుపోయిన స్పోకేన్ ఇంగ్లీషు పుస్తకం అయిన వివిఎస్‌హెచ్‌ఐఎస్‌హెచ్‌టిఏ 360 స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాన్ని ఇన్ఫినిటి చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఉచితంగా పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మెన్ బద్దె నాయక్ మాట్లాడుతూ ప్రపంచాన్ని చుట్టి రావాలి అంటే ఇంగ్లీష్ భాష మనకు అవసరం అని ఇంగ్లీష్ వస్తే మనం ప్రపంచం లో ఎక్కడైనా బ్రతకగలం అని చెప్పారు. పేద విద్యార్థులు ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సులకు జాయిన్ అవ్వలేరు అయినా పేద పిల్లలకు అని వశిష్ట ఈ 45రోజుల కోర్స్ ను రూపొందించారు. అత్యంత సులభంగా ఇంగ్లీష్ ను నేర్చుకునే ఈ కోర్సు ను అందరికీ చేరాలని త్వరలో మండల వ్యాప్తంగా అందరికీ చేరువ అయ్యేలా చేస్తామని తెలిపారు. శెట్టూరు మండలంలోని అన్నీ పాఠశాలలకు త్వరలో అందిస్తామని తెలిపారు. శెట్టూరు మండల విద్యా శాఖాధికారి శ్రీధర్ గారు మాట్లాడుతూ ఈ పుస్తకం చాలా విలువైనది అని మేము చదువుకునే రోజుల్లో ఇలాంటి కోర్సులు లేవని ఇప్పుడు నేను కూడా ఈ పుస్తకాన్ని కొని ప్రాక్టీస్ చేస్తానని అంత బాగా ఉంది ఈ పుస్తకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్, ఉపాధ్యాయులు రవిశంకర్, దివాకర్ రెడ్డి, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు కోశాధికారి వహాబ్ అబ్దుల్ ఖాన్, యం యస్ హనుమంత రాయుడు, సాయినాథ్ లు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసరాల ధరలను నియంత్రించాలి

### తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆందోళన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నిత్యం పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో సామాన్య మధ్య తరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, పెరిగిన ధరలను నియంత్రించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, మండల కార్యదర్శి మధుసూదన్ తెలిపారు. పెరిగిన నిత్యావసరాల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతి పత్రాన్ని ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్ బాషా కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యావసరాలతో పాటు వంట నూనెల ధరలు ఆకాశాన్ని తాకాయని, సామాన్య ప్రజలు ఏదీ కొనలేని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 57 నెలల్లో ఎన్నడూ లేనంతగా ఈ వారంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని గుర్తు చేశారు. పండుగల సందర్భంగా రోజువారి సరుకుల కొనుగోళ్లలోను ధరల ప్రభావం కనిపిస్తోందని, పెరుగుతున్న నిత్యవసర ధరలను తగ్గించడంతోపాటు, రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే విరమించుకోవాలని కోరారు. సర్దుబాటు విద్యుత్ చార్జీల ప్రజలపై మోపడం భావ్యం కాదని, స్మార్ట్ మీటర్ల బిగించే ప్రయత్నాలను మానుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారులు, దళితులపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వాటిని అరికట్టి నిందితులపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు, ప్రసాద్ నాయక్ సిపిఎం ఆందోళనకు తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, రవికుమార్, వీరాంజనేయులు, రామాంజనేయులు, సిద్ధప్ప పాల్గొన్నారు.

అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) చైర్మన్ హోదాలో టీసీ వరుణ్ అనంతపురం నగరానికి విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. పెద్ద సంఖ్యాలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు విద్యార్థులు ఆయనకి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.

● అనంతపురం విద్య మేజర్ న్యూస్







# ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

## -జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో 2కె రన్

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని సీబీ రోడ్డు నందు బాల బాలికలకు మూడు కిలోమీటర్ల 2కె రన్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రూరల్ ఎస్సై ధరణి బాబు, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 800 వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గెలిచిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ జన్మదినాన్ని జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడినఅలవాట్లతో పెరగాలన్నారు. విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే బాధ్యత తీసుకోవాలని తెలిపారు.తన చిన్ననాటి జీవితంలోచదివిన పాఠశాల క్రమశిక్షణ నేర్పిందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో కూడా మానసిక ఉల్లాసానికి చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన విశ్వనాథ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టిసి వరుణ్ అహుడ చైర్మన్ హెూదాలో అనంతపురం విచ్చేసిన సందర్భంగా జనసేన నగర్ కార్యదర్శి కె విశ్వనాథ్ ఘన స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. భారీ ర్యాలీగా వచ్చిన టీసి వరుణ్ ను కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే అహుడ సంస్థను టిసి వరుణ్ మరింత అభివృద్ధి చేస్తారని.. ఆయన మరిన్ని పదవులు అలంకరించాలని విశ్వనాథ్ ఆకాంక్షించారు.

## ఇంత త్వరగా మా కష్టాన్ని

# ఎమ్మెల్యే దగ్గుపాటి గుర్తిస్తారనుకోలేదు!

**రజక, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న**

**సీఎం చంద్రబాబు, నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటికి మా కృతజ్ఞులు**

**మా పదవులకు, పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేస్తామని ప్రకటన**



**అనంతపురం మేజర్ న్యూస్ :** పార్టీ కోసం గత కొన్నేళ్లుగా ఎంతో కష్టపడుతున్నామని.. అయితే మా కష్టాన్ని ఇంత త్వరగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గుర్తిస్తారనుకోలేదని రజక, నాయి బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ల డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న అన్నారు. ప్రభుత్వం తాజాగా కార్పొరేషన్ల డైరెక్టర్ల ప్రకటన నేపథ్యంలో ఈ ఇద్దరు నాయకులు పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్ లతో కలిసి అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఈ పదవులు వచ్చేలా చేసిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిని, పదవులు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను ఎప్పటికీ మరువలేమన్నారు. వాస్తవంగా ఎంతో మంది నాయకులు పదవుల కోసం పోటీ పడినప్పటికీ ఎమ్మెల్యే దగ్గుపాటి మా కష్టాన్ని గుర్తించి.. మమ్మల్ని ప్రతిపాదించారన్నారు. ఆయన ఎన్నికలకు నెలన్నర ముందు మాత్రమే నియోజకవర్గానికి వచ్చారని.. కానీ ఆయనకు ఎవరు కష్టపడుతున్నారు.. ఎవరు పార్టీకి ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తున్నారన్నది అన్నీ తెలుసునన్నారు. అందుకే తమకు ఈ పదవులు వచ్చాయన్నారు. పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని కచ్చితంగా వినియోగించుకుంటామని.. మా సామాజికవర్గాల్లో చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం జరిగే విధంగా పని చేస్తామన్నారు. అలాగే తమ పదవులకు, పార్టీకి, ప్రభుత్వానికి వన్నె తెచ్చే విధంగా పని చేస్తామని డైరెక్టర్లు పోతుల లక్ష్మీ నరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నిట్టూరు శివాజీ, రామంజీ, సుధాకర్, రమేష్, రామకృష్ణ, మారుతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏ ఎంటెక్, ఎం ఫార్మసీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జేఎన్టీయూఏ పులివెందుల అనంతపురం కళాశాలలో ఎంటెక్ కోర్సుకు, జేఎన్టీయూఏ ఓటిపిఆర్ఐ కళాశాలలో ఎం.ఫార్మసీ కోర్సుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు డైరెక్టర్ అడ్మిషన్ ఆచార్య ఆర్. కిరణ్మయి తెలిపారు. మిగిలిన కన్వీనర్ సీట్లలో ఎం.టెక్ ./ఎం .ఫార్మసీ కోర్సులకు ఈ నెల 16న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. ఈ నెల 16న జరిగే ఎం.టెక్, ఎం.ఫార్మసీ స్పాట్ అడ్మిషన్లకు ఏపీ పీజీ ఈసెట్ 2024 లో అర్హత సాధించడంతో పాటు, డిగ్రీలో ఉత్తీర్ణులైన వారు అర్హులు అన్నారు. ఇంతవరకు ఎక్కడా అడ్మిషన్ తీసుకోకుండా ఉండే విద్యార్థులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులు. స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఫీజ్ రీఇయంబర్స్ మెంట్ కు అనర్హులన్నారు. అర్హత,ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, జిరాక్స్ కాపీలను తీసుకొని ఉదయం 9 గంటలకు అడ్మిషన్స్ ఆఫీస్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, జేఎన్టీయూఏ, అనంతపురము కు రావాలన్నారు. ఇతర వివరాలు, ఫీజు వివరాలు, అప్లికేషన్ www.jntua.ac.in వెబ్ సైట్లో పొందుపరచ బడ్డాయని తెలిపారు.

# డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతిగా ఎన్నికైన రఘురామకృష్ణమరాజు కు రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు ఆధ్వర్యంలో సభ సజావుగా సాగుతుందని, ప్రజా సమస్యలపై సరైన చర్చ జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆమెతో పాటు పలువురు మహిళా ఎమ్మెల్యేలు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి శాఖా గ్రంథాలయం నందు గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ సందర్భంగా మరియు నెహ్రూ జయంతి సందర్భంగా, పిల్లల దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు తొలి ప్రధానిగా ఆయన చేసిన సేవలు వివరించడం జరిగింది. నేటి పిల్లలే రేపటి దేశానికి నిజమైన శక్తి స్వరూపాలని కొనియాడారు. చివరగా పిల్లలతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగిన ది. జన గణ మన జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించడమైనది. విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వై నాగరాజు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ కే శివరామిరెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వి సూర్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరా రెడ్డి, గ్రంథాలయ అధికారి బి రవి కుమార్ నాయుడు ప్రభుత్వ గవర్నమెంటు హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అంకె ఈశ్వరయ్య



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయ కార్పొరేషన్ లకు డైరెక్టర్లను నియమించింది. అందులో భాగంగా అనంతపురం జిల్లా సింగనమలకు చెందిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్యను డైరెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ.. తనపై ప్రగాఢ నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ మార్క్ కనిపించే విధంగా తాము పని చేస్తామని ఈశ్వరయ్య పునరుద్ఘాటించారు.

# ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ వెంకటేష్ పై సస్పెన్షన్ వేటు..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గుంతకల్ మండల ఇంజనీరింగ్ కన్సల్టెంట్ వెంకటేష్ పై సస్పెన్షన్ వేటు పడింది. విధి నిర్వహణ పట్ల అలసత్వం వహించడంతో ఆయనపై డ్వామా పిడి శాఖా పరమైన చర్యలు తీసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పక్కాగా అమలు చేయాలని, విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా




వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని డ్వామా పిడి సలీం భాష హెచ్చరించారు.

# ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులకు నేడు సత్కార సభ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్ జాతీయనాయకులకు నేడు అనంతపురము నగరంలోని జెడ్పి కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా సత్కార సభ నిర్వహిస్తున్నట్లు మాదిగ సంఘాల ఐక్య వేదిక ఉమ్మడి అనంతపురము జిల్లా నాయకులు కెపీ నారాయణస్వామి, అక్కులప్ప, బికెఎస్ ఆనంద్‌లు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో సత్కార సభ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగ దండోరా నాయకులు ఎన్నో క్రియశీల ఉద్యమాలు నిర్వహించారన్నారు. సుప్రీంకోర్టులో కూడా రివ్యూ పిటిషన్ కూడా వేశారని తెలిపారు. ఎట్టకేలకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకునేలా తీర్పు ఇవ్వడంతో మాదిగ కల నెరవేరిందన్నారు. ఈ పోరాటంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మార్పీఎస్



జాతీయ నాయకులు కృపకర్ మాదిగ, ఆర్‌జె ప్రకాష్ మాదిగ, గిరిధర్ మాదిగలను నేడు అనంతపురము జిల్లా కేంద్రంలో మాదిగల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సభకు మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# 16న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ పర్యటనను విజయవంతం చేయండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ విజయసారథి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈనెల 16న అనంతపురము జిల్లా పర్యటనకు జిల్లా వ్యాప్తంగా మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల క్రితం ఎమ్మార్పీఎస్‌ను స్థాపించారన్నారు. నాటి నుండి నిరంతర పోరాట ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణకు ఎంతో మంది అశువులు బాసిన, పురుగు మందు త్రాగి బ్రతికారని, ఇంకా ఎంతో మంది అమరులరయ్యారని తెలిపారు. ఎన్నో



పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వడంతో 30 ఏళ్ల పోరాటం ఫలించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ తరువాత తొలిసారిగా ఈనెల 16న అనంతపురము జిల్లాలోని సప్తగిరి సర్కిల్లో ఉన్న లలిత కళా పరిషత్‌లో మందకృష్ణకు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలతో సన్మానిస్తారని, ఈ సమావేశానికి మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏపి రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా రామాంజనేయులు



తాడిపత్రి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా బిజెపి ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎల్లన్న గారి రామాంజనేయులు నియామకం అయినట్లు ఒక ప్రకటనలోగురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఇంతటి నమ్మకం ఉంచి పార్టీ పెద్దలు రజక సమాజం కొరకు మరింత పనిచేయడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. అత్యంత వెనుకబడిన రజక సమాజం కోసం పూర్తి నమ్మకంతో కృషి చేస్తానని అన్నారు.నాకు సహకారాలు అందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పురందేశ్వరికి, బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ కి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రోంగల గోపి శ్రీనివాస్ కి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి కి, బిజెపి కర్నూలు జిల్లా ఇన్చార్జి జంగం రెడ్డి అంకాల్ రెడ్డికి, బిజెపి జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ కి ,బిజెపి కుటుంబ సభ్యులకు కూటమి నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అహుడ చైర్మన్ టిసి వరుణ్ కు ఘన స్వాగతం పలికిన వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతమైన సేవలు అందించి అహుడా చైర్మన్ గా నియమితులైన టిసి వరుణ్ కు కర్నూలు జిల్లా డోన్ టోల్గేట్ వద్ద నారాయణపురం పంచాయతీ తపోవనంకు చెందిన జనసేన నగర కార్యదర్శి వల్లంశెట్టి రమణ, కంకుల లాల్ స్వామి రాయల్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ గజమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. టి సి వరుణ్ ఇలాంటి పదవులు మరిన్ని అధిరోహించాలని లాల్ స్వామి, వల్లంశెట్టి రమణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో బుజిలి రామంజి, లక్ష్మన్న, ముత్యాల రెడ్డి, రంగస్వామి, బుజిలి లక్ష్మీనారాయణ, అనసూయమ్మ, ఆటో రమణ, రమేష్ మారుతి తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

తనకల్లు, మేజర్ న్యూస్ : ఈ నెల 16 న అనంతపురంలో నిర్వహించే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీ నీ జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రామకృష్ణ పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ సుమారు మూడు దశాబ్దాల క్రితం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగల ఆత్మ గౌరవాన్ని వ్యాపింప చేశారని తెలిపారు. గతంలో మాదిగ కులం పేరు చెప్పడానికి సిగ్గు పడే విధంగా ఉన్న మన జాతిని తమ పేరు చివర మాదిగ అనే పదం చేర్చడం ఆయన చేసిన కృషి వారిని సాధ్యమైందన్నారు. మండలంలోని దళిత ఉద్యోగస్తులు, దళిత నాయకులు, యువకులు పాల్గొని ఈ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.





## కొడవాండ్లపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కొడవాండ్లపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం దేశ ప్రథమ ప్రధానమంత్రి, స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ రెడ్డి తెలిపారు. బాల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. దేశ స్వాతంత్ర పోరాటం లోనూ, స్వతంత్ర భారతావని ప్రథమ ప్రధాని గా జవహర్లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు గురువారం మాజీ ప్రధానమంత్రి జవహర్ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవాన్ని ఎంఈఓ చెన్న కృష్ణ ఆధ్వర్యం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సూపర్వైజర్ మమత మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని నెహ్రూ పిల్లలంటే చాలా ఇష్ట మని అందుకే ఆయనను చాచా పిలుస్తారని తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో, భారత ప్రధాని గా ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రతి విద్యార్థి నెహ్రూ జీవిత చరిత్ర తెలుసుకోవడం, ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ వరుణ్‌కు ఘనంగా స్వాగతం పలికిన జనసేన పార్టీ నాయకులు.

**- పుష్ప గుచ్ఛం అందచేసి, శుభాకాంక్షలు తెలిపిన జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్.**

మడకశిర,మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం మరియు హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి, మొదటిసారిగా గురువారం అనంతపురం పట్టణానికి విచ్చేసిన వరుణ్ కు మడకశిర జనసేన పార్టీ నాయకులు మరియు, పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు కు యశ్వంత్ పుష్పగుచ్ఛం అందచేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు నియోజక వర్గంలో పార్టీ బలోపేతం,ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి వారు చర్చించారు. రాబోయే రోజుల్లో మడకశిర నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసీ, పార్టీని పటిష్టంగా చేయాలని యశ్వంత్ కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యశ్వంత్, మండల జనసేన పార్టీ నాయకులు రంగస్వామి,ఆనంద్ కృష్ణ,కల్యాణ్ కుమార్,ఈరేగౌడ,వెంకటేష్ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## అహుడ చైర్మన్ టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో జనసేన పార్టీకి దశాబ్ద కాలంగా సుదీర్ఘ సేవలు అందించిన టీ.సీ వరుణ్ అహుడా చైర్మెన్ గా నియమితులైన శుభ సందర్భంగా అనంతపురం నగరంలోని వారి స్వగృహం లో జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అహుడా చైర్మన్ పదవికి వరుణన్న మరింత వన్నె తెస్తారని, ఇలాంటి పదవులు ఆయన మరిన్ని అలంకరించాలని బళ్లారి అనిల్ కుమార్ ఆకాంక్షించారు.



# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో దేవత విగ్రహా మూర్తుల ప్రతిష్టాపన..

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని ముదిరెడ్డిపల్లి లో అయ్యప్ప స్వామి దేవాలయం నందు, శ్రీ మహాగణపతి, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఆదిత్య నవగ్రహా దేవత విగ్రహా మూర్తుల ప్రతిష్టాపన సూర్యోదయ పూర్వం ఉదయం శుభ బ్రహ్మీ ముహూర్తంలో కన్నులు పండుగగా కార్తీక శుద్ధ త్రయోదశి గురువారం నాడు, జరిగింది. ఈ సందర్భంగా ప్రతిష్టాపన విగ్రహములకు అభిషేకములు,





అలంకారములు, అర్చనలు, కుష్మాండా చేదనము, దేను దర్పణ, ఆదర్శ విగ్రహ దర్శనం, జ్వాలా తోరణం, పూర్ణహుతి, అష్టావ ధాన సేవతో ప్రత్యేక పూజలు అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో భజనలతో నిర్వహించారు. ఆలయం ఆవరణం నందు, ఏర్పాటుచేసిన స్క్రీన్ డిస్ప్లే ద్వారా స్వామి వారి ప్రతిష్టాపన ప్రత్యేక లైవ్ ద్వారా భక్తాదులు తిలకించారు. అనంతరం మధ్యాహ్నం మహా మంగళహారతి తీర్థప్రసాదాలు, భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే శుక్రవారం సాయంత్రం కేరళ వాయిద్య కారులచే ముదిరెడ్డిపల్లి పురవీధుల గుండా స్వామివారి నగరోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి పల్లి గ్రామ ప్రజలు, అయ్యప్ప మాల ధరించిన స్వాములు, హిందూపురం ప్రాంత భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పూజారి సుబ్బరాయుడు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పల్లా లక్ష్మి కుమార్ (స్వామి), ఆలయ అధ్యక్షులు పురిడి మంజునాథ్, పుర ప్రముఖులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణంలోని నూతన పెట్రోల్ బంకును పరిశీలించిన ఆర్డిఓ

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం యాడికి రాయలచెరువు ప్రధాన రహదారి సమీపము నందు నూతనముగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకును గురువారం ఆర్డీవో శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకునికి ఘన స్వాగతం



యాడికి, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన అనంతపురం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ నకు జిల్లా వ్యాప్తంగా నాయకులు జనసైనికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యాడికి మండల జనసేన కన్వీనర్ కోడి సునీల్ కుమార్ అహుడా చైర్మన్ టిసి వరుణ్ ను ఆయన నివాసం నందు కలిసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొదటి నామినేటెడ్ పదవికి జనసేన పార్టీ అధ్యక్షులు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యదర్శులు దస్తగిరి శివకుమార్ వెంకటేష్ మధు ఆచారి గుండ్లశివ నాగభూషణం జనసైనికులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి..

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు శాఖా గ్రంథాలయం నందు గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్య అతిథులు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పొట్టి శ్రీరాములు జడ్పీ హైస్కూల్ గారిచే పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తలుగా పాల్గొన్న ఉపాధ్యాయులు శేషాద్రి శేఖర్, హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గురించి క్లుప్తంగా వివరించారు. శ్రీ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నెహ్రూ జయంతి రోజే బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతున్నదని తెలియజేశారు. కావున ఇదే రోజు గ్రంథాలయ వారోత్సవాలు కూడా జరుపుకుందురని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. గ్రంథాలయాధికారి ఆర్ మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకుని పుస్తక పఠనం



అలవాటు చేసుకోవడం మంచి లక్షణంగా ఆయన పిల్లలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్. మల్లికార్జున, గ్రంథాలయ సిబ్బంది శివ, మరియు గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమంలో జయపదం చేయడం జరిగినది.

## ఎల్ఆర్జి విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎల్ ఆర్ జి విద్యాలయం లో ఘనంగా జరిగిన బాలల దినోత్సవం ఈ సందర్భంగా నర్సరీ పిల్లలు వివిధ వేషధారణతో అలరించారు. మిగిలిన విద్యార్థులు పాటలు, నృత్యాలు చేసి అనందపరిచారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తీర్ణులైన పిల్లలకు బహుమతులు అందజేశారు. అలాగే అల్ ఇండియా జనరల్ నాలెడ్జ్ లో జాతీయ స్థాయిలో ఉత్తమ స్థాయి పొందిన పిల్లలకు నగదు బహుమతులు అందజేశారు. పిల్లలకు ప్రదోనోపాధ్యాలు ప్రసాద్ విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎఓ సంజీవరెడ్డి, మరియు సెక్రటరీ బలసుందరం, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేద్దాం

లేపాక్షి, మేజర్ న్యూస్ : అణగారిన హక్కుల ఉద్యమ కారుడు, ఎస్సీ వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 16వ తేదీన ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రానికి విచ్చేయుచున్న సందర్భంగా లేపాక్షి మండల వ్యాప్తంగా మాదిగలు, మాదిగ ఉపకులాలు పెద్దఎత్తున తరలి వచ్చి మందకృష్ణ మాదిగ సభను దిగ్విజయం చేయాలని ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కోరారు. గురువారం లేపాక్షి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ నాయకుల సమావేశంలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ ను సుప్రీంకోర్టు ఆమోదించిన తరువాత మొట్టమొదటిసారిగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేయుచున్న



మాదిగల ఆశాజ్యోతి, అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ సభకు ఊరువాడ ఏకమై ప్రతి ఒక్కరూ తరలివచ్చి సభను జయప్రదం చేసి మాదిగల ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు పులమితి నారాయణప్ప, ఎమ్మార్వో నరసింహులు, అంగడి అంజి, వివి రమణ, జిఎన్ నరసింహప్ప, కే నారాయణప్ప (బస్టాండ్), శివ, టైలర్ చంద్ర, నవీన్, సి. చంద్ర, జనార్ధన్, నరస, ఎంఎన్ నాగరాజు, మద్దిపి అశ్వర్థ, మానేంపల్లి నారాయణప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోసానిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : టీటీడీ బోర్డు చైర్మన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు పోసానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కి తెలుగుదేశం నాయకులు ఫిర్యాదు చేశారు గురువారం సత్యసాయి జిల్లా ఎస్పికి కార్యాలయంలో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు మీద దాదాపు రెండు పర్యాయాలుగా టీవీ5 అధినేతగా ఉన్న వ్యక్తిపై పోసాని కృష్ణ మురళి అసలు బుద్ధిలేని ఆరోపణలు చేస్తున్నారు, . మీరు చేసే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, పోసానిపైచట్ట పరమైనటువంటి కేసులు నమోదు చేయాలని ఎస్పీకి తెలుగుదేశం నాయకులు బేకరీ నాయుడు, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, సుబ్రమణ్యం, రమణ, గంగాధర్ పాల్గోన్నారు.

## అహుడా చైర్మన్‌కు స్వాగతం పలకడానికి భారీగా వెళ్లిన జనసేన నాయకులు

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బిసలమానేపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో మండలంలోని జనసేన నాయకులు కార్యకర్తలు, ఇటీవల కూటమి తరపున అహుడా చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మొదటిసారిగా అనంతపురానికి విచ్చేయుచున్న సందర్భంగా స్వాగతం పలకడానికి, లేపాక్షి మండల ములోని జనసేన కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా లేపాక్షి మండల జనసేన యువ నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలోని జనసేన నాయకులు కార్యకర్తలు గుత్తి బాట్ల సుంకులమ్మ గుడి దగ్గరకు చేరుకొని అహుడా చైర్మన్ టి సి వరుణ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు బాలాజీ, లేపాక్షి మండల జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.



# ధరలను తగ్గించి హామీలను నెరవేర్చండి : సిపిఎం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు,పెంచిన విద్యుత్ చార్జీల ను వెంటనే తగ్గించి ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం నాయకులు పేర్కొన్నారు. గురువారం ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈఎస్ వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్, పట్టణ కార్యదర్శి బ్యాళ్ళ అంజి, కొత్తచెరువు మండలం సిపిఎం కార్యదర్శి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్ ,ఆఫీస్ బేరర్ సిద్దు, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కొంతసేపు ఆర్డిఓ కార్యాలయం ముందు బైఠాయించి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు. అనంతరం సిపిఎం నాయకులు ఇంతియాజ్, ఈఎస్ వెంకటేష్, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు, ఒత్తడులు, జరుగుతున్నాయని, వాటిని వెంటనే ఆపాలని, ఉపాధి హామీ పనులను నెల నుండి నిలిపివేశారని దాంతో కూలీలు



తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, కొత్త చెరువు, పుట్టపర్తి, జగనన్న లేఔట్లలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని వాటిని వెంటనే ఆపాలని కోరారు. జగరాజుపల్లి బీసీ కాలనీలో రోడ్ల నిర్మాణం, కర్ణాటక నాగేపల్లి, గ్రామమము స్మశాన వాటిక సమస్యలను తీర్చాలని ఆర్డీఓ కు వినతి పత్రం అందజేశారు. ఆర్డీవో అందుబాటులో లేని కారణంగా కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులతో పాటు సిఐటియు, ప్రజా సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఇళ్ల పట్టాలు అందించాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సిపిఎం ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆర్డీవో గారికి వినతిపత్రం అందజేయడం జరిగినది. సిపిఎం పార్టీ పట్టణ నగర కార్యదర్శులు రామి రెడ్డి ఆర్.వి నాయుడు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు వారు మాట్లాడుతూ లి1954 వ సంవత్సరంలో పుట్టిన మున్సిపల్ ఆఫీసు దాదాపుగా ఇప్పటికీ 70 సంవత్సరాలు పైగా కావస్తున్న మున్సిపల్ కార్మికులకు జానెడు స్థలం ఇచ్చిన సందర్భం లేదులి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మున్సిపల్ ఆఫీసులో అధికారులు మారుతున్నారు పాలకులు మారుతున్నారు కానీ అనంతపురం నగరాన్ని సుందరీకరణ చేస్తున్న మున్సిపల్ కార్మికుల తలరాత మారలేదు అంటూ పారిశుద్ధ్యం మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ప్రజలకు అనునిత్యం సేవలందిస్తూ తమ ప్రాణాలని ఫలంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యత మొండి వైఖరి అధికారులు వ్యవహరిస్తున్నారని ఇప్పటికే అనేక దపాలు ఆర్డీవోలకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు కమిషనర్లకు పాలకవర్గాలకి రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఎన్ని దపాలుగా వినతి పత్రాలు ఇచ్చిన నేటికీ మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ల స్థలాల కేటాయించడంలో నిర్లక్ష్యత వహిస్తున్నారు ఇప్పటికే మున్సిపల్ కార్మికులు మలమూత్రాలతోనూ చెత్తాచెదారంతోను కళేబరాలతోనూ విధులు నిర్వహించడం వలన అనేక విష జ్వరాల మధ్య జీవనం కొనసాగిస్తూ అనారోగ్యంతో ఎక్కువ శాతం దళితులైన కార్మికులు చనిపోవడం జరుగుతున్నది ఇంజనీరింగ్ కార్మికులు ప్రజలందరికీ తాగునీరు అందిస్తూ ప్రజలందరూ వెలుతురులో ఉండాలని తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా విద్యుత్తుతో



పోరాటం చేస్తూ ప్రాణాలు కోల్పోతున్న కనీసం మానవత దుప్పటంతో అయినా ఉన్నతాధికారులు మున్సిపల్ కార్మికులు బుక్కరాయసముద్రం దేవరకొండ పక్కన ఉన్న కొండగుట్టలను శుభ్రం చేసుకొని దాదాపుగా సంవత్సరం పైగా అక్కడ గుడిసెలు వేసుకొని ఉన్నారని ఎన్ని దపాలుగా ఉన్నతాధికారులకు తెలియజేసిన కనీసం మున్సిపల్ కార్మికులు గుడిసెల పైన చొరవ తీసుకొని మున్సిపల్ కార్మికులు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని వారికే కేటాయించి కార్మికులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలియజేయడం జరిగినది లిఆర్డీవో గారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని పరిశీలన చేసి మున్సిపల్ కార్మికులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదిలి ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం , కెవిపిఎస్ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, ఆవాజ్ సంఘం, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నగర కార్యదర్శి సాకే తిరుమలేష్, ప్రజానాట్యమండలి నాగేంద్ర పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు ఎప్పుడు?

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే ఎమ్ టి యస్ ను(మినిమం టైం స్కేల్) అమలు చేసి, ప్రతి కేజీబీవీ కి వార్డెన్ పోస్ట్ మంజూరు చేయాలని ఎస్టి యు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టియు సభ్యత్వ నమోదులో భాగంగా గురువారం ఆయన మాట్లాడుతూ బాలికలు విద్యాభివృద్ధిలో ముందుండాలని, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో ఉండాలన్న సత్ సంకల్పం తో ఏర్పాటుచేసిన కేజీబీవీ విద్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లేకపోవడం హాస్యాస్పదమన్నారు. నైపుణ్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషించి కేజీబీవీ లో చదివే విద్యార్థులు అనేక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించారు. పిల్లలు విద్యలో ముందుండాలని అహర్నిశలు శ్రమిస్తున్న కేజీబీవీ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని తెలిపారు. ఎం టి ఎస్ అమలు కోసం గత ప్రభుత్వం 24, 40, 5 జీవోలు జారీ చేసిన ప్పటికీ అమలులో అమలులో అడుగు ముందుకు పడకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్ టి యు జిల్లా గౌరవాధ్యక్షులు రామానుజులు యాదవ్ మాట్లాడుతూ కాలయాపన లేకుండా తక్షణం కేజీబీవీ ఉద్యోగులకు ఎం టి ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులరైజేషన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, అప్గ్రేడ్



చేసిన కేజీబీవీల్లో సీఆర్టీలను జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు నియమించాలని, ప్రభుత్వ పాఠశాలకు వర్తించే అన్ని రకాల సెలవులు కేజీబీవీ లకు కూడా వర్తింపజేయాలని, హెల్త్ కార్డులు, పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా కౌన్సిలర్ రమణా నాయక్, మురళి, సందీప్, రహీం, ఎస్ టి యు కదిరి డివిజన్ కేజీబీవీ కన్వీనర్ రూపా రాణి, పావని, అరుణ, పార్వతి, స్వాతి, శోభ, శ్రీలత, రుద్రమ్మ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణ ఖర్చు ప్రభుత్వమే భరించాలి

## – సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి

**పామిడి, మేజర్ న్యూస్ :** పేదలకు కేటాయించిన ప్రభుత్వ కాలనీల్లో ఇంటి నిర్మాణ ఖర్చు ప్రభుత్వమే భరించాలని సీపీఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజాపోరులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ కాలనీలలో రోడ్లు, మంచినీరు, విద్యుత్, వీధి లైట్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర మౌలిక వసతులు కల్పించాల న్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఉచిత ఇసుక విధానం అమల్లోకి రాకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారన్నారు. నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీధరమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మల్లేష్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ముత్యాలు, శ్రీనివాసులు, బాబాఫకృద్దీన్, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన వినోద భాండాగారాలు గ్రంథాలయాలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** విజ్ఞాన, వినోద భాండాగారాలైన గ్రంథాలయ సందర్శనను ప్రతి ఒక్కరూ తమ దైనం దిన కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని గురువారం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలలో గ్రంథాలయాధికారి బొజ్జేనాయక్ కోరారు. ఉద్యోగార్థులకు, స్వయం ఉపాధి పొందాలని ఔత్సాహికులకు, అవసరమైన సమగ్ర సమాచారం, చిన్నారులు, మహిళల మానసిక వికాసానికి, పెద్దలకు అవసరమైన ఆధ్యాత్మిక గ్రంథాలు, ప్రపంచ, చుట్టుపక్కల ప్రాంతాల సమాచారం అందించే దిన మాస పత్రికలు, పోటీ పరీక్ష లకు అవసరమైన సమస్త సమాచారం గ్రంథాలయాలలో ఉచితంగా పాఠకులకు అందివ్వడం జరుగుతుందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాల అవశ్యకతను గుర్తించి గ్రంథాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పుస్తక పఠనం ద్వారా వినోదం విజ్ఞానం తో పాటు మానసిక ప్రశాంతత, మేజస్తులు పెంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు పరిష్కరించుకొని గ్రంథాలయంలో ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల వెతలు తీర్చాలి : సిపిఎం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మేజర్ పంచాయతీ ముదిగుబ్బలో గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు అందాల్సిన హక్కు లను అందించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం నాయకులు గురువారం ఎంపీడీవో విజయభాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. అరకొర వేతనంతో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అందించాలని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కార్మికులకు చేతి తొడుగులు, పాదరక్షలు, దుస్తులు, సబ్బులు వంటి కాస్మటిక్ వస్తువులను సకాలంలో అందించాలన్నారు. తరచూ వారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. 2016 నుండి ఆర్డర్ కాపీ ఇవ్వాలని, వారి దహన సంస్కారాలకు 15000 రూపాయలు అందించాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, ఆవాజ్ కమిటీ సభ్యులు, ఓబులేసు, మచ్చింద్ర పాల్గొన్నారు.



# ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో ముగ్గురికి 7 సంవత్సరాల జైలు శిక్ష..

## చెరో రూ.3 వేల జరిమాన

**- ఈమేరకు అడిషినల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు తీర్పు వెలువరింపు**

**- అప్పటి దర్యాప్తు అధికారి, పి.పి లు, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 1) ఖాదర్ భాష, వయస్సు 57 సం., కోవూరు నగర్, అనంతపురం, 2) సుబ్రహ్మణ్యం వయస్సు 57 సం., రెవెన్యూ కాలనీ, అనంతపురం 3) సలీం వయస్సు57 సం., తిరుపతి

**కేసు వివరాలు :** అనంతపురంలోని వయోజన విద్య కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేస్తున్న (మృతుడు) ఈశ్వరయ్యను... అతని వద్ద పనిచేస్తున్న సబార్డినేట్ ఉద్యోగులు మరియు ప్రస్తుతం శిక్ష పడిన నగరం లోని కొవ్వూరు నగర్ కు చెందిన ఖాదర్ బాషా, రెవెన్యూ కాలనీకి చెందిన జీ సుబ్రమణ్యం, తిరుపతి కి చెందిన ఎస్ సలీం ముగ్గురి తమ విధులను సరిగా చేయకుండా, అతన్ని మానసికంగా ఇబ్బంది కలిగించి, వేధించేవారు. వారి వేదనకు తట్టుకోలేక టి.ఈశ్వరయ్య 02.02.2015 వ తేదీ ఉదయం10 గంటల సమయంలో తమ ఆఫీసులోనే ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు అనంతపురం వన్ టౌన్ ఎస్సై రాంప్రసాద్ కేసు ( 16/2015 u 306 34 ) నమోదు చేశారు. అనంతరం... అప్పటి అనంతపురం వన్ టౌన్ సి.ఐ రాఘవన్ కేసును దర్యాప్తు చేసి గౌరవ కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం అడిషినల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టు జడ్జీ శ్రీమతి నిర్మల గారు ముగ్గురికి 7 సంవత్సరాల జైలు శిక్ష... చెరో రూ 3 వేల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసును పి.పి లు వెంకట్రామిరెడ్డి, నారపరెడ్డిలు ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. నిందితులకు శిక్షలు పడేలా సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచిన అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రాజేంద్ర నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన సిబ్బందిని ... పర్యవేక్షించిన కోర్టు మానిటరింగ్ సిస్టం సి.ఐ వెంకటేష్ నాయక్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్సై శ్రీనివాసులు, కోర్టు హెడ్ కానిస్టేబుల్ షమీ ఉల్లా , వన్నూరప్పలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మారెడ్డి సోదరి కుమార్తె వివాహానికి రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని ఓ కళ్యాణమండపంలో హీరేహాళ్ మండలం గౌడసలపల్లి గ్రామానికి చెందిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మారెడ్డి ఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని కాపు ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో గుమ్మగట్ట జడ్పిటిసి మహేష్ మండల కన్వీనర్ వన్నూరు స్వామి సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి ఓబులాపురం మల్లికార్జున వైసీపీ నాయకులు కల్యం నాగరాజ్ కల్యం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ అధ్యక్షతన బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14న అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. నెహ్రూ కు పిల్లలతో వున్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ దినోత్సవం జరుపుకుంటారని పేర్కొన్నారు. పిల్లలు నెహ్రూ ను, చాచా నెహ్రూ అని ప్రేమగా పిలిచేవారని, భారత తపాల శాఖ ప్రతి సంవత్సరం నేడు తపాల బిళ్ళను విడుదల చేస్తుందని తెలిపారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించారు. ప్రిన్సిపాల్ చేతుల మీదుగా విద్యార్థులందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. ఇదే సందర్భంలో విద్యార్థులు ఫుడ్ వేర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రోడ్డు మధ్యలో ఇంటి నిర్మాణ సామగ్రి

**- రాకపోకలకు అంతరాయం**

హిందూపురం మేజర్ న్యూస్: అధికారుల పర్యవేక్షణ లోపం ఓ ఇంటి నిర్మాణ వ్యక్తి తమ స్వార్థ ప్రయోజనాల కోసం రోడ్డు మధ్యలోనే ఇంటి నిర్మాణ సామాగ్రి నిల్వ చేస్తున్నాడంతో రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న సంఘటన పట్టణంలోని మెయిన్ బజార్ లో చోటు చేసుకుంది, ఈ సందర్భంగా గాంధీ సర్కిల్ నుండి మెయిన్ బజార్ కు వెళ్లే మార్గమధ్యలో( భగీరథటెక్స్టైల్) ఓ ప్రైవేట్ భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. నిర్మాణ పనుల కోసం ఇసుక కంకర సిమెంటు తదితర మెటీరియల్స్ రోడ్డు పైన నిల్వ చేయడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుంది. ట్రాక్టర్ ద్వారా ఇసుక. కంకర అన్లోడింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోతుంది. అసలే ఇరుకైన రహదారి ఆపై రహదారి లోనే నిర్మాణ సామాగ్రి వేయడంతో అటు ఇటు వెళ్లే వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.



సంబంధిత అధికారులు అదే రహ దారి నుండి వెళ్తున్నప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రహదారులపై నిర్మాణ సామాగ్రిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణకు ఘన సన్మానం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా శింగనమల మండల కేంద్రానికి చెందిన నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన యం.ఆదినారాయణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికైన సందర్భంగా అనంతపురం పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు యం.వెంకటప్ప ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా నాయి బ్రాహ్మణ సోదరులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆదినారాయణ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమని తెలియజేశారు.శింగనమల నియోజకవర్గంలో టిడిపి పార్టీ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేసినందున ఆయన సేవలను టిడిపి పార్టీ అధిష్టానం గుర్తించి నామినేటెడ్ పదవి కేటాయించి న్యాయం చేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు చితంబరప్ప, వెంకట్రాముడు, రవి,బాలు, మధు, వెంకట ముని,శివ,రాజు,గురు పాల్గొన్నారు.

## ఎండీయూ ఆపరేటర్లపై మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఫిర్యాదు



శింగనమల,మేజర్ న్యూస్ :ఏపీ పౌరసరఫరాలు,ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రేషన్ పంపిణీ వ్యవస్థలో ఎండీయూ ఆపరేటర్ల ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి మంత్రికి వివరించారు.ఎండీయూ ఆపరేటర్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రేషన్ కార్డుదారులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేసేందుకు గత వైసీపీ ప్రభుత్వం నియమించిన ఎండీయూ ఆపరేటర్లు ఉద్దేశపూర్వకంగా ప్రజా పంపిణీ వ్యవస్థను పలుచన చేసేందుకు ప్రయత్నం చేస్తున్న విషయాలను మంత్రికి వివరించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. గతంలో వైసీపీ హయాంలో ఎండీయూ ఆపరేటర్లు అవినీతికి పాల్పడ్డ విషయాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో వైసీపీ అధికార దుర్వినియోగం చేస్తూ అనర్హులకు కూడా రేషన్ కార్డులను జారీ చేశారని,వీటిపై సమగ్ర దర్యాప్తును నిర్వహించి నిజంగా అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందేలా చూడాలని కోరాను.అన్ని విషయాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే చర్యలు తీసుకుంటామని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవం

నల్లమాడ, మేజర్ న్యూస్ : గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని శకుంతల బాయి ఆధ్వర్యంలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనం తరం విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచి, మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ గురించి ఆయన చేసిన సేవలు గురించి పిల్లల వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు లక్ష దీపారాధన

**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని భోగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం లక్షదీపా రాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి క్రిష్ణయ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణపతిపూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రభిషేకం, బిల్వార్చన, మహామంగళ హారతి వంటి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం లక్షదీపారాధన కార్యక్రమంలో పాల్గొనే భక్తులు నూనె, ఒత్తులు వారే తెచ్చుకోవాలన్నారు. లక్షదీపారాధనతో పాటు జ్వాలా తోరణం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

**ముఖ్యఅతిథిగా హాజరైన ఏజీఎం సుబ్బారెడ్డి..**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఆదిమూర్తి నగర్, కోర్టు రోడ్డు లలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలల్లో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏజిఎం సుబ్బారెడ్డి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. అనంతరం నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత, కోర్ట్ రోడ్డు పాఠశాల ప్రిన్సిపాల్ తపస్సుమ్, ఏవో గోపాల్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, డీన్ లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జిలో భారతి మంజుల తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

రొళ్ల మండలం న్యూస్:దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ నాయుడు, డిమాండ్ చేశారు.రొళ్ళమండలం రత్నగిరి అలుపునపల్లి,బీజీహళ్లి రొళ్ల కాకి,టి.డి.హళ్ళి ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు పాఠశాలలో సభ్యత్వ నమోదు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం సేకరణ ప్రారంభిస్తూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉమ్మడి సర్వీసుల సమస్యలను పరిష్కరించి పదోన్నతులను చేపట్టాలని మరియు ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారిపై ఒత్తిడి తగ్గించుటకు గడువు పెంచాలని ఆధార్ నమోదు కేంద్రాల సంఖ్యను కూడా పెంచాలని ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీమ్ అమలుకు నెట్వర్క్ హాస్పిటల్స్ లో హెల్త్ కార్డులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని పి ఎఫ్ లోన్లు పార్ట్ ఫైనల్ మొత్తాలను ఎచ్చర్ల ఖాతాల్లో జమ చేయాలని సంపాదిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం కల్పించాలని ముఖ్యంగా మడకశిర రొళ్ల,అగళి,గుడిబండ, మండలాల్లో సబ్జెక్టు



టీచర్ల కొరతను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దాదాపు 50 మంది ఉపాధ్యాయులు ఎస్టియు సంఘంలో ఎస్టియు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ నాయుడు మరియు ఉపాధ్యక్షులు ఆదినారాయణ,రొళ్ల,మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్లు తిప్పేస్వామి విజయ్ కుమార్ నేతృత్వంలో దాదాపు 50 మంది ఉపాధ్యాయులు ఎస్టీయూ సంఘం లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారిని ఎస్టియు నాయకులు అభినందించడం జరిగింది.

# క్యాన్సర్ వ్యాధిపై అవగాహన..

**– జిల్లా వైద్య ఆధికారి డాక్టర్ ఈబీదేవి**

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని శింగనమల, కల్లుమడి గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి క్యాన్సర్ వ్యాధిపై కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్ పై అవగాహన కల్పించి గోడపత్రికలను ఆవిష్కరించినట్లు ఆమె తెలియజేశారు.ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మాట్లాడుతూ గ్రామాలలోని వైద్య సిబ్బంది ఎఎన్ఎంలు,సిహెచ్ ఓలు,ఆశా వర్కర్లు 18 సంవత్సరాల పై బడిన వారందరికీ ఉచిత క్యాన్సర్ పరీక్షలలో ముఖ్యంగా,నోరు, రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ తో పాటు దీర్ఘకాలిక జబ్బులైన, బిపి, షుగర్, టీబీ,లెప్రసీ వ్యాధులకు పరీక్షలను నిర్వహించాలని తెలిపారు.అన్ని వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలియజేశారు.ప్రతిరోజు ఐదు గృహాలు సందర్శించి యాప్ నందు వ్యక్తిగత ఆహారపు అలవాట్లు, వ్యసనాలు, దీర్ఘకాలిక జబ్బులు క్యాన్సర్స్ సంబంధించిన జబ్బుల సమాచారాన్ని పొందు పరిచాలని అన్నారు.తదుపరి పరీక్షలకోసం సెకండరీ యూనిట్ మెడికల్ కళాశాలకు,స్విమ్స్ తిరుపతి, విశాఖపట్నంలోని హెూమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు



ఆమె తెలాపారు. 30 ఎండ్ల ప్రతి మహిళకు క్యాన్సర్ పరీక్షలు వారి అనుమతితో గోప్యతతో మహిళా వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమం దాదాపు 6 నుంచి 9 నెలలు జరుగుతాయని,రెఫరల్ కేసులు పంపుటలో ఆరోగ్య పర్యవేక్షకులు హెల్త్ కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీడీ సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ తేజస్విని, సూపర్వైజర్ సిబ్బంది గంగాధర్, అశ్వర్థ్ , నారాయణ,శింగనమల హెల్త్ ప్రొవైడర్ దివ్యభారతి, ఆరోగ్య కార్యకర్తలు తిరుపాలమ్మ, నాగరాజు, బాబా ఫకృద్దీన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమం

**– హాజరైన మండల విద్యాధికారి భాస్కర్**



**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లోని గ్రంథాలయం లో గురువారం ఘనంగా జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం గ్రంథాలయ ఇన్చార్జి శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండల విద్యాధికారి భాస్కర్ హాజరు అయ్యారు.అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఆయన మాట్లాడుతూ,గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం 14-11-2024 నుంచి 20-11-2024 వరకు జరుగుతయన్నారు. అనంతరం ఆయన గోడ పత్రాలను విడుదల చేశారు.. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ ఇంచార్జి అధికారి బి. శ్రీనివాసులు,, సిబ్బంది ఆంజనేయులు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శేఖర్ అకాడమీలో చిల్డ్రన్స్ వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్: బాలల దినోత్సవం సందర్భంగా శేఖర్ ట్యూషన్ అకాడమీ డైరెక్టర్ పి.చంద్రశేఖర్ బాల బాలికలు అందరికీ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.బాల్యం దేవుడిచ్చిన వరమని విద్యానగర్ నందు శేఖర్ ట్యూషన్ అకాడమీ నిర్వహించిన బాలల దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థినులతో కలిసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలబా లికలే భావి భారత పౌరుల ని విశ్వసించి, శేఖర్ అకాడ మీ విద్యా రంగంలో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టిందని డైరెక్ట ర్ పేర్కొన్నారు. ఎవరికైనా విద్యను దూరం చేయరా దన్న చిత్తశుద్ధితోనే అనాథ పిల్లలకి ఉచితంగా విద్యను అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంంలో ఉపాధ్యాయులు సల్మా, శోభ, సరీదాభాను, రాఘవేంద్ర, ఆసిమ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

తాడిమర్రి మేజర్ న్యూస్ : జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం ఆదీనములో పనిచేయుచున్న శాఖా గ్రంథాలయం తాడిమర్రి నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కె. జి. బి. వి. పాఠశాల తాడిమర్రి ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. వాణిశ్రీ గారు గారు విచ్చేసి ముందుగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు .అనంతరం ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లలో భాగంగా బాలలను దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టం అని. మన దేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రు గారికి చిన్నపిల్లలు అంటే చాల ఇష్టం అని, అయన జయంతిని ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకొనుచున్నాము అని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పిల్లళచే గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. అలాగే గ్రంథాలయాధికారి శ్రీ డి.శీనా నాయక్ మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి వాణిశ్రీ గారు, ఉపాధ్యాయులు ప్రతిభ భారతి, సౌభాగ్య గారు, రోజా మని గారు, వాణి గారు, హేమలత గారు, కళావతి గారు, సుదమని గారు, గ్రంథాలయాధికారి డి. శీనా నాయక్,విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు భారత మాజీ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పాఠశాల అధినేత మోమిన్ సలీం భాష, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. నెహ్రూ కి పిల్లలు అంటే అమితమైన ప్రేమ అని అందుకే ఆయన జయంతి ని బాలల దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. నేటి భావిభారత విద్యార్థులే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు విద్యార్థుల మీద ఆధారపడి ఉంటుంది అని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. అనంతరం నెహ్రూ జీవిత చరిత్ర విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భాజపా బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

**మడకశిర, మేజర్ న్యూస్ :** నియోజక వర్గం లోని ప్రతి గ్రామం లోనూ,అదేవింగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోను పార్టీ బలోపేతానికి భాజాపా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి , జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్ పేర్కొన్నారు.స్థానిక పట్టణం లోని పెనుకొండ రోడ్డులో ఉన్న సుకన్య ఆసుపత్రి ఆవరణంలో గురువారం కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి పార్థసారథి, జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్ హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ ,పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకొనుటకు అర్హత సాధించడానికి అవసరమైన సాధారణ సభ్యులను పార్టీ లో చేర్పించడానికి నాయకులు అందరూ కలసి కట్టుగా కృషి చేయాలన్నారు. అసెంబ్లీ లోని అన్ని గ్రామాల్లో పోలింగ్ బూతు స్థాయి వరకు పార్టీలో సభ్యులుగా చేర్చాలని తద్వారా పార్టీ విస్తరణకు కృషి చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ హనుమంతప్ప, కిసాన్ మొర్చా జోనల్ ఇన్చార్జి చంద్ర భాజాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రమిత , అసంక్రమిత వ్యాధులపై అవగాహన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సంక్రమిత అసంక్రమిత న్యూమోనియా,క్యాన్సర్ వంటి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూచించారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గా పుట్టపర్తి పరిధిలోని బత్తలపల్లి, పెదబల్లి కొట్లపల్లి , నిడిమామిడి గ్రామాల్లో క్యాన్సర్, అసంక్రమిత, సంక్రమిత వ్యాధులు , న్యూమోనియా అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా నివారణ సులభతరం అవుతుందని మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారంతో క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చునని, క్రమం తప్పని వైద్య పరీక్షలు, ధూమపానం, మత్తు పానీయాలకు దూరముగా ఉండాలని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని , 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ ఇంటి వద్దనే వైద్య ఆరోగ్య సిబ్బంది వచ్చి పరీక్షలు చేస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని , న్యుమోనియా వ్యాధి చిన్న పిల్లలు, వృద్ధులలో వ్యాధి నిరోదక శక్తి తక్కువ ఉన్న వారిలో ఎక్కువగా వచ్చునని తెలిపారు. వీటి లక్షణాలు ఏమనగా కఫంతో దగ్గు, జ్వరము, ఛాతీ నొప్పితో, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉండడము, బలహీనంగా, నీరసముగా, శక్తి తక్కువగా ఉన్నట్లు అనిపించడము, వికారము, వాంతులు ,వంటి లక్షణాలు వ్యాధులపట్ల అశ్రద్ధ చేయరాదని, లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎంఎల్ హెచ్పీలు సత్యమ్మ, రాధ, విజయభాస్కర్, సుస్మిత, అంగనవాడి టీచర్ చెన్నకృష్ణమ్మ , ఆశా కార్యకర్తలు శ్రీదేవి, లక్ష్మిదేవి, లక్ష్మి నరసమ్మ, పద్మావతి, వాణిబాయి పాల్గొన్నారు.

## ఘనంగా 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు..

**– ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె ఎల్ మురళీధర్**




అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం రాంనగర్ రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో జిల్లా కోపరేటివ్ అధికారిని అరుణ కుమారి ఆధ్వర్యంలో అఖిలభారత సహకార వారోత్సవాలను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. విశిష్ట అతిథిగా స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్టర్ నారాయణస్వామి హాజరై సహకార జెండాను ఎగురవేరుశారు. ముఖ్యఅతిథిగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె ఎల్ మురళీధర్ విచ్చేసి మాట్లాడారు. వికసిప్ భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్రను, ప్రాముఖ్యతను ఆయన వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ రాజారెడ్డి, మహిళ అధ్యాపకులు మేదని, నాగవీణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వాల్మీకి, బోయ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అంకె ఈశ్వరయ్య



శింగనమల(నార్పల)మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండలం బండ్లపల్లి పప్పూరు గ్రామానికి చెందిన అంకె ఈశ్వరయ్యను రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర వాల్మీకీ,బోయ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. శింగనమల నియోజకవర్గంతో పాటు అనంతపురం జిల్లాలో జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశానని తెలిపారు.తనను పార్టీ గుర్తించి జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్ష పదవి కేటాయించిం దన్నారు. అదేవిధంగా 2024 ఎన్నికలలో జనసేన, బిజేపి,టిడిపి కూటమిలో భాగంగా శింగనమల నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ల గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసినట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు , అనంతపురం,హిందూపురం అర్బన్ అభివృద్ధి అహుడా ఛైర్మేన్ టిసి వరుణ్ లకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.

## ఘనంగా 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం కేంద్ర లో ని స్థానిక గ్రంధాలయ నందు గురువారం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించబడ్డాయి. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకోవడమైనది. ఉపాధ్యాయులు శారద మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు అన్ని రకాల పుస్తకాలు చదవాలని, ఏ ఒక్కా పుస్తకం తక్కువ కాదని చిన్న పుస్తకం చదవడం ద్వారా కూడా ఎంతో జ్ఞానం సంపాదించవచ్చుని తెలియజేసారు. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారిణి కె. యం. శిరీష మాట్లాడుతూ…ఈ గ్రంధాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిగా పాల్గొని విజయవంతం చేయాలనీ తెలియజేసారు.అలాగే ఎంఈఓ తారాచంద్రనాయక్ గోడ పత్రికలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద , శ్రీ గుర్రప్ప విద్యార్థులు, గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యాసంస్థల్లో కోలాహలంగా బాలల దినోత్సవం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రాజేష్ గౌడ్ కార్డియాలజిస్ట్ (కిమ్స్ సవేరా హాస్పిటల్స్ )పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాష్యం విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను క్రీడలను సాంస్కృతిక ,సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్నారని, భాష్యం విద్యాసంస్థలు విలువలతో కూడిన విద్యను నేర్పుతున్నారని అవసరమైన అన్ని రంగాల్లో పిల్లలను ప్రోత్సహిస్తున్నారని విద్యార్థులకు చదువుకోవడానికి భాష్యం విద్యాసంస్థలు సరైనవని ఇక్కడ అధ్యాపక బృందం విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించి విజేతలుగా నిలుపుతున్నారన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ నృత్య ప్రదర్శనలతో అందరినీ అబ్బురపరిచారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంత రావు, రాయలసీమ జోన్ జె డి



వో అనిల్ కుమార్, అనంతపురం జోన్ జె డి ఓ రవి వర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం షకీలా ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది క్రీడలలో విజేతలకు బహుమతులు అందించి చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి - సిపిఎం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బుక్కరాయసముద్రం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సిపిఎం మండల కమిటీ సభ్యులు సి నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నా కు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప హాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ వారి కంటూ ఒక ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి పంచాయతీ కార్మికులు ఇళ్ల స్థలాలు మాత్రం రావడం లేదు ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేకంగా ఒక కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు. పందుల పెంపకం ద్వారా జీవనం పొందుతున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి సంచార జాతులకు చెందిన పూసల, ఎరుకల, వంశ రాజుల మొండి చెందిన పేదలకు కేటాయించిన ప్రభుత్వ ఇళ్ళ కాలనీల్లో ఇండ్ల నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయ




సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.కుల్లాయప్ప, సీనియర్ నాయకులు వి.శివారెడ్డి ,రైతు సంఘం మండల కార్యదర్శి డి.శ్రీనివాసులు, సిపిఎం మండల నాయకులు సి.నాగేంద్ర, నెట్టికంటయ్య, పుల్లయ్య, నాగరాజు, సంజీవరెడ్డి, వెంకట కొండ, చెన్నప్ప, నడిపక్క, సాలమ్మ, ఎర్రకొం డప్ప, సుబ్రహ్మణ్యం, అంకాలు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## పెరవలి గ్రామస్థులతో ఎస్సై ప్రత్యేక సమావేశం

**శింగనమల,మేజర్ న్యూస్ :**శింగనమల మండలంలోని పెరవలి గ్రామంలోని ప్రజలకు శింగనమల ఎస్సై శరత్ చంద్ర ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని సూచించారు.సైబర్ నేరాలకు చాలా దూరంగా వుండాలని సూచించారు.కేబుల్ వైర్ల దొంగతనాలు,అక్రమ ఇసుక అక్రమ రవాణా వంటి వాటికి దూరంగా వుండాలన్నారు.ప్రతి వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని,సీట్ బెల్ట్ వినియోగించాలని తెలియజేశారు. అనవసరంగా రాత్రి సమయాలలో తిరగకూడదని తెలియజేశారు. వాహనదారులు ప్రమాదాల గురి కాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు .పబ్లిక్ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ దొరికితే మాత్రం తప్పకుండా జరిమానాలు విధిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియజేశారు.వివిధ షాపులు,డాబాలు,హెూటల్స్ లో మద్యం సేవిస్తూ పట్టుబడితే మద్యం



సేవించేవారితో పాటు షాపుల యజమానులకు శిక్షలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు ఎలాంటి సమస్యలున్న పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులకు విన్నవించుకోవచ్చని ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూకు నివాళి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ 135 వ జయంతిని గురువారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబిలేసు మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర్య పోరాట నాయకుడు జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. 1946లో భారతదేశానికి తాత్కాలిక ప్రధానమంత్రి అయ్యారని చెప్పారు. 1930-35లో కాంగ్రెస్ ప్రారంభించిన ఉప్పు సత్యాగ్రహం, ఇతర ఉద్యమాలకు సంబంధించి అనేకసార్లు జైలుకెళ్లారని చెప్పారు. జవహర్ లాల్ నెహ్రూ ఒక విజన్ ఉన్న వ్యక్తి అన్నారు. నిస్వార్థ వ్యక్తిగా,



స్వాతంత్ర్యాన్ని గెలుచుకోవడానికి ఏళ్ల తరబడి జైలు జీవితం గడిపిన వ్యక్తిగా, అన్నింటికంటే ఒక దార్శనికునిగా నెహ్రూ నిలిచినట్లు చెప్పారు.నాయకులు రాము,భరత్ పాల్గొన్నారు.

# పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివి - జిల్లా ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : బాలల దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన దేశ మొట్టమొదటి ప్రధానిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రాథనిత్యం వహించారని, స్వాతంత్ర ఉద్యమంలో ఒకరైన దివంగత నెహ్రూ కి పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ అన్నారు. 1964లో నెహ్రూ మరణించిన తర్వాత ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆనాటి నుంచి నవంబర్ 14 ను 'బాలల దినోత్సవంగా జరుపుకొంటున్నామన్నారు. దేశ తొలి ప్రదానిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బాలల చట్టపరమైన హక్కులు, అభివృద్ధి విద్య, గౌరవం ఇవ్వడంతోపాటు వారి కలలు సహకారం చేయాలని ఇది మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు



అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఎఆర్ డిఎస్పీ విజయ్ కుమార్ ఏవో సుజాత, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఆర్ఐ వలి, సూపర్డెంట్ సరస్వతి, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్ వెంకటేశ్వర్లు, ఏఆర్ ఏఎస్ఐ లు శ్రీరాములు, షౌకత్ అలీ, షామీర్ డిపిఓ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలయేసు విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** బాల యేసు విద్యాలయలో ఘనంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బాల బాలికలు పాఠశాల ఆవరణమును ఎంతో చక్కగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎం బలరామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్య జ్యోతి నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బలరాం రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ప్రతి బాల బాలిక నెహ్రూ ఆదర్శము, ఔదార్యము, దేశభక్తిని కలిగి ఒక్క విద్యారంగములోనే కాకుండా అన్ని రంగాలలోనూ అఖండమైన ప్రగతిని సాధిస్తూ తరగతి గది నుండే తయారు కావాలని ఆకాంక్షించారు. వ్యాసరచన పోటీలు, వక్తృత్వపు పోటీలు, చిత్రలేఖన పోటీలు, ఆటల పోటీలు వివిధ సాంస్కృత రంగాలలో తమ ప్రతిభను కనపరిచి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పిల్లలు అద్వితీయమైన



నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు చైర్ పర్సన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వలస విద్యాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా చెక్కు అందజేత

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డు ఎన్ ఆంజనేయులు ( హెచ్ జి నంబర్ 182) కుటుంబానికి రూ.4,32,000ల ఆర్థిక సాయం అందించారు. గురువారం జిల్లా ఎస్పీ వి రత్న ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ ఛేంబర్లో మృతుడి భార్య జయలక్ష్మికి అందజేశారు. ఈ డబ్బును కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వలి, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్, వెంకటేశ్వర్లు, ఏఆర్ ఎఎస్ఐ లు, షౌకత్ అలీ, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుడు వెంకట సుబ్బయ్య మృతికి సంతాపం



యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చందన గ్రామానికి చెందిన దివంగత సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బీసీ రామప్ప తనయుడు సిపిఐ సీనియర్ కార్యకర్త అయిన కామ్రేడ్ వెంకటసుబ్బయ్య 13వ తేదీ మృతి చెందారు. సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఓబిరెడ్డి, సిపిఐ నాయకులతో కలిసి వెంకటసుబ్బయ్య మృతికి గురువారం ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య భార్య పుల్లమ్మ, కుమారులను బీసీ రామప్ప, సాయినాథ, ధనుంజయ, మురళి కృష్ణ, చందన, రజక సూరప్ప, రజక వెంకట లక్ష్మయ్య, రజక బులికొండ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి నగరూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గురువారం తాడిపత్రి పట్టణానికి చెందిన ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పదవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. రూ.11,800లు విలువ గల స్టడీ మెటీరియల్ ను నగరూరు ఉన్నత పాఠశాల 10వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు కుల్లాయప్ప తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ కౌసర్ బేగం సవేరా, ప్రశాంతి, లలిత, సువర్చల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.